
Sweken
WE ARE HIRING !!
POWER BI SPECIALIST
DATA ANALYST
INTERESTED CANDITATES
PLEASE SEND YOUR RESUME TO
MAIL: careers@sweken.com
PH: 9100986585

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal Registration No. VSP / 96/ 2024 - 26.
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

విలేఖరులు కావలెను
విశాఖపట్నం, విజయనగరం, పార్వతీపురం, శ్రీకాకుళంలో అన్ని జిల్లాలకు విలేఖరులు కావలెను.
మేనేజర్
విశాఖ సమాచారమ్
సెల్ : 7013785256, 9959867303

RNI No.52722/90 సంపుటి : 35 సంచిక : 183 విశాఖపట్నం, 2 మే 2025 శుక్రవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.5.00



# వాడవాడాలా జండా ఆవిష్కరణలు

### మే డే స్ఫూర్తితో లేబర్ కోడ్స్ రద్దుకై పోరాడాలి: సిఐటియు




**అచ్యుతాపురం, (విశాఖ సమాచారమ్):-** ఎనిమిది గంటల పని దినం సాధించిన మేడే సందర్భంగా పూడిమడక తిమ్మరాజుపేట, హరిపాలెం, దుప్పుతురు, కుమార్ పురం, దోసూరు, బార్కు , ఏషియన్ పెయింట్, దొరయ్య పాలెం, నెరోలాక్, రుసూల్ ,లారస్ అచ్చుతాపురం జంక్షన్ నాలుగు ప్రాంతాల్లో జండా ఆవిష్కరణలు చేయడం జరిగింది. అనంతరం ర్యాలీ నిర్వహించడం శ్రీ యువశక్తి ఆటో యూనియన్ వెల్ఫేర్ అసోసియేషన్ సిఐటియు ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ కార్యక్రమం స్థానిక సీఐ చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది .ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ రాము, మండల కన్వీనర్ కె సోము నాయుడు, ఆటో యూనియన్ నాయకులు కరి నాయుడు, కట్ట రాజు,రెడ్డి సన్నిబాబు, భావన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు రాజన్న అప్పలనాయుడు, చిల్లర వార్తల సంఘం నాయకులు నిమ్మడ చిన్నారావు, ఎస్సీ జెడ్ కార్మికులు ముట్ట ఆటో, భవన నిర్మాణం కార్మికుల పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అభివృద్ధిలో ముందంజలో ఉన్న నర్సీపట్నం

### రూ.6.55 కోట్ల విలువైన 9 రోడ్డు పనులకు నిధులు మంజూరు



**నర్సీపట్నం, (విశాఖ సమాచారమ్):-** నర్సీపట్నం నియోజకవర్గ అభివృద్ధికి గౌరవ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు విశేష కృషి చేస్తున్నారు. తాజాగా నర్సీపట్నం నియోజకవర్గంలో రూ.6.55 కోట్ల విలువైన 9 రోడ్ల పనులకు ప్రభుత్వం ద్వారా అనుమతి మంజూరు చేయించారు.

ఇప్పటికే స్పీకర్ అయ్యన్నపాత్రుడు నియోజకవర్గ అభివృద్ధికి 97 కోట్ల రూపాయలు తీసువచ్చారు. గురువారం నర్సీపట్నం నియోజకవర్గానికి నాబార్డ్ కింద రూ.655.00 లక్షలు విలువైన 9 రోడ్డు పనులకు పరిపాలనా అనుమతి ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ పనులు మొత్తం 20.68 కిలోమీటర్ల మేర విస్తరించి, నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంత రహదారులను మెరుగుపరచనున్నాయి. ఎస్సీ, ఎస్టీ, జనరల్ కేటగిరీలకు అనుగుణంగా పనులు మంజూరు కావడం విశేషం. మంజూరైన రోడ్ల వివరాలు ఇలా ఉన్నాయి. గొలుగొండ మండలంలో నర్సీపట్నం కాకరపాడు ఆర్ అండ్ బి రోడ్డునుంచి అమ్మపేట వరకు 1.60 కి మీ, జోగుంపేట మీదుగా సాలికమల్లవరం వరకు 2. కిమీ, చోద్యం , విప్పలపాలెం మీదుగా గాదం పాలెం వరకు 2 కిమీ, కొత్తపాలెం మీదుగా దారపాలెం వరకు 3 కిమీ, మాకవరపాలెం మండలం తల్లపాలెం-జడ్.గంగవరం వరకు 1.60 కిమీ, నర్సీపట్నం మండలం వేములపూడి నుండి పెద్దఉప్పరగూడెం వరకు 1.60 కిమీ, కృష్ణాపురం నుండి వేములపూడి వయా బుచ్చన్నపాలెం 3.68 కిమీ రోడ్డు పునరుద్ధరణ, నాతవరం మండలం పీకేగూడెం నుండి లక్ష్మీపురం వరకు 1.60 కిమీ, తాండవ జంక్షన్ (డి.ఎర్రవరం) నుండి కురువాడ వరకు వూటమల్ల, మాదవనగరం మీదుగా 3.00 కిమీ మొత్తం తొమ్మిది రోడ్లు మంజూరైన వాటిలో ఉన్నాయి. ఈ రోడ్డు నిర్మాణాలు పూర్తయితే, గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు రవాణా సౌకర్యాలు మెరుగవుతాయి. ఈ అభివృద్ధి పనులకు ప్రోత్సాహం ఇచ్చిన గౌరవ స్పీకర్ అయ్యన్నపాత్రుడుకు నియోజకవర్గ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

# చింతపల్లిలో ఘనంగా మేడే వేడుకలు




**చింతపల్లి, (విశాఖ సమాచారమ్):-** మండల కేంద్రమైన చింతపల్లిలో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. భారత కమ్యూనిస్టు పార్టీ మండల కార్యదర్శి పేట్ల పోతురాజు ఆధ్వర్యంలో స్థానిక పాత బస్టాండ్ కూడలిలో సి పి ఐ పార్టీ నాయకులతో కలసి గురువారం మేడే జెండాను ఎగుర వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రపంచ కష్ట జీవులు, పీడిత ప్రజలు పోరాడి సాధించుకున్న హక్కులు, పోరాట దీక్ష దినమే మేడే అన్నారు.. ఈ కార్యక్రమంలో షేక్ రహీమాన్ ( బుజ్జి) జి రమణ, పార్టీ నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గోన్నారు.

# ఘనంగా మేడే దినోత్సవం




**జి.మాడుగుల, (విశాఖ సమాచారమ్):-** ప్రపంచ కార్మిక దినోత్సవ సందర్భంగా జి మడుగుల ల లో ఏఐటియు సి జిల్లా అధ్యక్షులు వంతల పండు బాబు ఎర్రజెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన కార్మికులు కర్షకులు లేనిదే ప్రపంచంలో లేదని ఏ కార్యక్రమంలో ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వంతల సత్తిబాబు కే బాబురావు కే శ్రీను జి శ్రీను కే మోహన్ సురేష్ బుజ్జి బాబు పండు జోష్ కృప సాగర్ తదితరులు పాల్గొన్నారు. అలాగే పెట్రోల్ బంక్ వద్ద సిమెంట్ కార్మికులు జెండాను ఎగరవేశారు.

# పేదలకు అండగా ఉండే ప్రభుత్వం

### మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి



**జి.మాడుగుల, (విశాఖ సమాచారమ్):-** ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్య క్రమంలో టిడిపి పాడేరు నియోజక7వర్గ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి పాల్గొన్నారు. పేదరిక నిర్మూలన, బడుగు- బలహీనులకు అండగా నిలవడమే తమ ప్రభుత్వం లక్ష్యంగా పనిచేస్తుందని తెలుగు దేశం పార్టీ పాడేరు నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ శాసనసభ్యులు శ్రీమతి గిడ్డి ఈశ్వరి పేర్కొన్నారు. పాడేరు మండలం వంతాడ పల్లి పంచాయతీ వంతాడపల్లి గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ ను అధికారులతో కలిసి ఆమె అందజేశారు. ఇంటింటికి వెళ్లి పింఛన్ లబ్ధిదారులకు పెన్షన్ సొమ్ములను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రజల కష్టాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే సూపర్ సిక్స్ అమలు చేస్తామని చెప్పిన విధంగానే తొలితగా అవ్వ తాతల ముఖాల్లో నవ్వులు చూడాలన్న ఉద్దేశంతో 3000 పెన్షన్ రూ.4,000 పెంచిన విషయాన్ని గుర్తు చేశారు. అంతేకాకుండా ఎన్నికల సమయంలో ఇవ్వాల్సిన పెన్షన్ కూడా మొత్తం కలిపి ఇచ్చిన సందర్భం ఒక ఆంధ్రప్రదేశ్లోనే చూసామన్నారు. రాష్ట్రంలో ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులు ఉన్నా వృద్ధులకు వికలాంగులకు వివిధ రకాల గా పెన్షన్ కు అర్హులైన వారందరికీ ఒకటో తేదీనే అందించడం జరుగుతుందని తెలిపారు. తాజాగా భర్త చనిపోతే ఆయన భార్యకు మరుసటి నెల నుంచే స్పౌజ్ కేటగిరీ కింద ఎన్టీఆర్ భరోసా పెన్షన్ అందించే కార్యక్రమానికి కూడా కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని తెలిపారు. దీనికి సంబంధించి అర్హులకు ఆప్షన్లు ఎంపిక చేసుకునేందుకు అవకాశం కల్పించిందని పేర్కొన్నారు. సుమారుగా 89,788 కొత్త వితంతు పెన్షన్లను కూటమి ప్రభుత్వం జారీ చేసిందని తెలిపారు. ఆ పెన్షన్లను ఈ నెల నుంచి అందించడం శుభసూచకం అన్నారు. స్పౌజ్ కేటగిరీ కింద ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ఇవ్వడం 2024 నుంచి అమలు అవుతుందని తెలిపారు. వీటికి అదనంగా రాష్ట్రవ్యాప్తంగా 89,788 వితంతు పెన్షన్ లను కూటమి ప్రభుత్వం జారీ చేసిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు బొర్రా విజయ రాణి, పాడేరు నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు , పదవ క్లస్టర్ ఇన్చార్జి డప్పోడి వెంకటరమణ (బుజ్జి) వంతాడపల్లి మాజీ సర్పంచ్ బాకూరు బాలరాజు, కె ఏ ఎస్ ఎస్ లు పాల్గొన్నారు.

# శాఖా గ్రంధాలయంలో వేసవి విజ్ఞాన శిబిరం




**గొలుగొండ, (విశాఖ సమాచారమ్):-** మండలం లోని శాఖా గ్రంధాలయంలో వేసవి విజ్ఞాన శిబిరముల కార్యక్రమంలో సందర్భంగా ఒకటవ తేదీన బుక్ రీడింగ్, స్టోరీ టెల్లింగ్ మరియు డస్టర్ గేమ్ కార్యక్రమాలు విద్యార్థులకు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక అధ్యక్షులు త్రిమూర్తుల రెడ్డి పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులను సైన్స్ పై ప్రశ్నలు వేశారు, ఈ కార్యక్రమము ఎంతో మంచిదని ప్రతిరోజు వచ్చి గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు, ఈ కార్యక్రమంలో 13 మంది స్టూడెంట్స్ పాల్గొన్నారు, ఈ కార్యక్రమం గ్రంథాలయ అధికారి రాజబాబు ఆధ్వర్యంలో నిర్వహించారు.

# రాష్ట్ర మన్యం బందుకు గిరిజన ప్రజానీకం పాల్గొనాలి

### వ్యాపారాలు ప్రజాసంఘాలు సహకరించాలి



**జి.మాడుగుల, (విశాఖ సమాచారమ్):-** రాష్ట్రప్రజలు మన్యం బంద్ కుప్రజా గిరిజన సంఘాలు పాల్గొని విజయవంతం చెయ్యాలని డీఎస్సీ సాధన కమిటీ కన్వీనర్ మత్స్యరాస నారాయణ రాజుకోరారు.ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఇటీవల ప్రకటించిన మెగా డీఎస్సీలో వేలాదిమంది డిఎస్సీ అభ్యర్థులకు తీవ్ర అన్యాయం జరిగిందని పేర్కొన్నారు.రూల్ ఆఫ్ రిజర్వేషన్ తో మెగా డీఎస్సీ నిర్వహిస్తే వేలాదిమంది గిరిజన. డీఎస్సీ అభ్యర్థుల భవిష్యత్తు అంధకారంలో పోతుందని తెలిపారు. షెడ్యూల్ ప్రాంతంలో ప్రత్యేక చట్టం తీసుకువచ్చి నిరుద్యోగ యువతకు ప్రభుత్వం వారు న్యాయం చేయాలని తెలుపుతున్నారు. ఉపాధ్యాయుల పోస్టులు మాత్రమే కాకుండా షెడ్యూల్ ప్రాంతంలో ఉన్న వివిధ ఉద్యోగాలు కూడా గిరిజన అభ్యర్థులకు దక్కవని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయం ప్రభుత్వ దృష్టికి చేరేలా గిరిజన ప్రజానీకం మే 2 నుండి జరగబోయే బందుకు సన్నద్ధం కావాలని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని చేపడుతున్న ప్రత్యేక డీఎస్సీ సాధన కమిటీ కి మద్దతుగా గిరిజన సంఘం, నిరుద్యోగ సంఘాలు, మద్దతిస్తున్నాయని అఖిలపట్ల పార్టీలు కూడా మద్దతు ఇవ్వాలని తెలిపారు.

# కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ల సమస్యలపై ర్యాలీ




**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్ (ప్రతినిధి):-** వైద్య ఆరోగ్యశాఖలో నేషనల్ హెల్త్ మిషన్ ఆయుష్మాన్ ఆరోగ్య మందిరం లో పనిచేస్తున్న కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ (సిహెచ్ఓ)ల సమస్యలు పరిష్కారానికి గురువారం అనకాపల్లి జిల్లా కలెక్టరేట్ వద్ద ఆందోళన చేపట్టారు. ఆయుష్మాన్ భారత్ నిబంధన ప్రకారం ఆరు సంవత్సరాలు దాటిన ప్రతి సిహెచ్ఓ లను క్రమబద్ధీకరించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, ఎన్ హెచ్ ఎం ఉద్యోగులతో సమానంగా 23 శాతం వేతన సవరణ చేయాలని, ప్రతి సంవత్సరం 5 శాతం ఇంక్రిమెంట్, పని ఆధారత ప్రోత్సాహకాలు, ఈపీఎఫ్ఓ పునరుద్ధరించాలని, డిమాండ్ల పై ఈ ఆందోళన నిర్వహించడం జరిగింది. రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 28వ తేదీ నుంచి సమ్మె నిర్వహిస్తున్న సిహెచ్ ఓ లు ఈరోజు అనకాపల్లిలో ఈ ఆందోళన నిర్వహించడం జరిగింది. జిల్లాలోని 45 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పనిచేస్తున్న సిహెచ్వోలు మే డే కార్మిక దినోత్సవం సందర్భంగా పెద్ద ఎత్తున ర్యాలీ లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి సిఐటియు జిల్లా అధ్యక్షులు కె. లోకనాథం గారు తమ పూర్తి మద్దతును తెలియజేసారు సి. హెచ్. ఓ ల న్యాయమైన సమస్యలు పరిష్కారానికి ప్రభుత్వం చొరవ తీసుకోవాలని, ప్రభుత్వాలు తక్షణమే డిమాండ్లు పరిష్కారానికి చర్చలు జరిపి ప్రజా సేవలు పునరుద్ధరించే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ ఓ లు జి. భవాని, పి. రేవతి, జి. యమునా, కె. అశ్విని, టి. కళ్యాణి, బి. సుధాకర్, ఆర్. అప్పలనాయుడు, పి.రాజశేఖర్, సి హెచ్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మే డే



**కొయ్యూరు, (విశాఖ సమాచారమ్):-** కార్మికుల కష్టాలు ఎప్పుడూ ఉన్నాయని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల కోసం సరైన పథకాలు పెట్టడం లేదని సిపిఎం పార్టీ నాయకులు ఎస్ సూరిబాబు ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం మే డే సందర్భంగా డవునూరు, నిమ్మలపాలెం గ్రామాలలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ.. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల కోసం ఎనిమిది గంటల పని దినం కల్పించాలని, వారి వారి కుటుంబాలకు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు అంగన్వాడీ యూనియన్ నాయకురాలు అచ్చియమ్మ, ముత్యాలమ్మ, లతోపాటు అంగన్వాడి ఆయాలు, పాల్గొన్నారు.

# ఘనంగా మేడే కార్యక్రమం



**గొలుగొండ, (విశాఖ సమాచారమ్):-** ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా గొలుగొండ మండలం, జోగంపేట సెంటర్లో సి.ఐ.టి.యు మండల కమిటీ ఆధ్వర్యంలో మేడే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు ఎం. రామకృష్ణ. సి.ఐ.టి.యు పతాకాన్ని ఆవిష్కరించారు.పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కాపాడుకుందామని, కార్మికులంతా ఐక్యంగా పోరాడదామని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, సిఐటియు వర్ధిల్లాలని, శ్రమ దోపిడీ నశించాలని కార్మికులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం జరిగిన సభలో సిఐటియు జిల్లా నాయకులు కె. త్రిమూర్తులురెడ్డి మాట్లాడుతూ, సీనియర్ నాయకులు సాపిరెడ్డి నారాయణమూర్తి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం కూడా కార్పొరేట్ల అనుకూల ప్రభుత్వంగా మారిపోయిందనీ తీవ్రంగా విమర్శించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు, తాపీ మేస్త్రి సంఘం అధ్యక్షులు గంగాధర, వివిధ సంఘాల నుండి కార్మికుల పాల్గొన్నారు.

# సూర్యనారాయణరెడ్డి అంతటి ఆర్థిక నేరస్తుడు ఎవరూ లేరు : నల్లమిల్లి రామకృష్ణ



**అనపర్తి, (విశాఖ సమాచారమ్):-** రాష్ట్రంలో జగన్ ఎంతటి ఆర్థిక నేరస్తుడో అనపర్తిలో సూర్యనారాయణరెడ్డి అంతటి ఆర్థిక నేరస్తుడు అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి విమర్శించారు.

కాకినాడ జిల్లా బిజెపి కార్యాలయం లో అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి విలేకరులతో మాట్లాడుతూ ఇటీవల పెదపూడి మండలం దోమాడ గ్రామంలో జరిగిన సంఘటనను తప్పుగా చిత్రీకరిస్తూ కూటమి ప్రభుత్వం పైనా, నాపైనా బురద చల్లే ప్రయత్నాలు చేస్తున్న నేపథ్యంలో మీడియా ముందుకు రావడం జరిగిందని అన్నారు.

దోమాడలో జరిగిన విషయాలన్నీ వైయస్సార్ సిపి ప్రభుత్వ హయాంలో జరిగితే దాన్ని కూటమి ప్రభుత్వానికి అంటగట్టడానికి విఫలయత్నం చేస్తున్నారని తెలిపారు.వైయస్సార్ సిపి హయాంలో దోమాడ గ్రామంలో 07-12-2021 న 4.5 ఎకరాలు లేఔట్ వేసుకోవడానికి 6.5 లక్షలు పీజు కట్టించుకుని రుడా పర్మిషన్ ఇవ్వడం జరిగిందన్నారు. 2019 లో వైయస్సార్ సిపి ప్రభుత్వం వచ్చాక ఆ యజమానులు లేఔట్ వేయడానికి ప్రయత్నించడం స్థానిక వైసిపి నేతలు మరియు శాసన సభ్యుల ప్రోద్బలంతో 2021 లో పర్మిషన్ ఇవ్వడం జరిగిందన్నారు.

ఆ లే ఔట్ కి బయట ఆర్ అండ్ బి స్థలంలో ఐదు కుటుంబాలు ఆక్రమించుకుని ఎప్పటి నుండో నివాసం ఉంటున్నారు.

అదే వైయస్సార్ సిపి ప్రభుత్వంలో పెదపూడి లేఔట్ లో పట్టాలు మంజూరు చేసారు. 2021 లో దోమాడలో లేఔట్ వేసాక అప్పటి ఎమ్మెల్యే సూర్యనారాయణరెడ్డి చేతుల మీదుగా వీరికి పట్టాల పంపిణీ జరిగింది. ఎందుకు పట్టాలు ఇచ్చారు అని ప్రశ్నించారు.

9-10-2022 న లేఔట్ యజమాన్యం ఈ ఐదుగురికి స్థలాలు మంజూరైనందున ఆక్రమణలను తొలగించమని అధికారులను కోరుతూ ఒక రిప్రజంటేషన్ ఇవ్వడం జరిగిందిఅన్నారు. జగనన్న ఇళ్ళ స్థలాలు మంజూరైనందున వారిని ఇక్కడ ఖాళీ చేయమని కోరగా వారు డబ్బు డిమాండ్ చేస్తున్నారు కావున ఏలిన వారు వారిని అక్కడి నుండి ఖాళీ చేయించాలని కోరుతూ కాకినాడ జిల్లా ఆర్ అండ్ బి అధికారులకు రిప్రజంటేషన్ ఇచ్చారు.నాటి ఎమ్మెల్యే ప్రోద్బలంతో యాజమాన్యానికి మొదటగా లేఔట్ పర్మిషన్ ఇవ్వడం ఆ తర్వాత ఆక్రమణదారులకు వేరొక చోట పట్టాలు ఇవ్వడం, పట్టాలిచ్చారు కనుక ఆక్రమణలు ఖాళీ చేయించమని కోరుతూ అధికారులను విన్నవించడం ఈ ప్రాసెస్ అంతా ఒక పద్దతి ప్రకారం వైయస్సార్ సిపి హయాంలో జరిపించారు.తరువాత కూటమి ప్రభుత్వం వచ్చినప్పటికీ భాధితులు ప్రెస్మీట్లలో చెపుతున్న ప్రకారం లేఔట్ యాజమాన్యానికి, ఆక్రమణదారులకి గత కొన్ని మాసాలుగా చర్చలు జరుగుతూనే ఉన్నాయి. ఈ తతంగం మొత్తం వైయస్సార్ సిపి నాయకుల కనుసన్నలలోనే జరిగిందని తెలిపారు.ఇపుడు ఇళ్ళు ఖాళీ చేయించాక సూర్యనారాయణరెడ్డి మాపై ఆరోపణలు చేయించడం, నేనేదో డబ్బు తీసుకున్నానని ఆరోపిస్తున్నారని ఇది సబబు కాదు అని అన్నారు.నాకున్న అవగాహన మేరకు లేఔట్ యాజమాన్యానికి, సూర్యనారాయణరెడ్డి కి జరిగిన డీల్ సక్రమంగా అమలు కాకపోవడం వలననే లే ఔట్ యాజమాన్యాన్ని బెదిరించడం కోసమే ఈ రాద్ధాంతం చేస్తున్నారని ఆరోపించారు.అందుకు ఉదాహరణ ఎవరైనా చనిపోతే వారికి ఆ లేఔట్ లో దహనక్రియలు జరిపిస్తామని మాజీ ఎమ్మెల్యే చెప్పడం అంటే బ్లాక్ మెయిల్ చేయడమే అని అన్నారు.ఈ సెటిల్మెంట్ పూర్తయ్యే వరకూ ఈ లేఔట్ లో చుట్టుప్రక్కల గ్రామాల వారు స్థలాలు కొనద్దనడం అందుకు నిదర్శనం అన్నారు.ఆరేడు మాసాలుగా భాధితులకు, లేఔట్ యాజమాన్యానికి చర్చలు నడుస్తున్నా మండలంలోని కూటమి నేతలెవరికీ భాధితులు తెలియజేయలేదు. వైయస్సార్ సిపి నాయకులే మధ్యవర్తులుగా ఉండి చర్చలు జరుపుతున్నారు

ఆర్ ఎస్ పేటకు చెందిన కోటిపల్లి కామాక్షి ఎందుకు చనిపోయిందో గుర్తులేదా అని అడుగుతున్నా.. ఆమె కుమారుడు ఎందుకు ఆత్మహత్యకు యత్నించాడో గుర్తులేదా అని అడుగుతున్నా అన్నారుపులగుర్త గ్రామానికి చెందిన పంపన ఆనందరావు మీకు గుర్తున్నాడా లేక గుర్తు చేయమంటారా అని అడుగుతున్నని అన్నారు.

ఇలాంటివి మీ హయాంలో కోకొల్లలుగా ఉన్నాయి. ఇపుడు చెప్పినవి కొన్ని మాత్రమేఅని తెలిపారు.జిల్లా అధికార యంత్రాంగానికి ఒకటే విజ్ఞప్తి చేస్తున్నా. దోమాడ సంఘటనలో భాధితులకు వైయస్సార్ సిపి నాయకుల వలన ప్రాణహాని పొంచి ఉంది. మమ్మల్ని లేదా ఆ లేఔట్ యాజమాన్యాన్ని బ్లాక్ మెయిల్ చేసే ఉద్దేశ్యంతో వైయస్సార్ సిపి నాయకులు వీరికి ప్రాణహాని తలపెట్టే ప్రమాదం ఉందని అన్నారు.గతంలో వారికి సూర్యనారాయణరెడ్డి తన చేతుల మీదుగా ఇళ్ళ పట్టాలు ఎందుకు ఇచ్చారు. ఏమి ఆశించి ఇచ్చారు. ఎందువలన వారిని ఖాళీ చేయించాలని చూసారు? ప్రశ్నించారు.

ఇందులో కొంతమంది ఆ పట్టాలను అమ్ముకోవడం కూడా జరిగింది. రూ 9 లక్షలకు అమ్మిన డాక్యుమెంటు కూడా ఉంది అని అన్నారు.

సూర్యనారాయణరెడ్డిమీకు, లేఔట్ యజమానులకు లావాదేవీలు ఉంటే మీరు-మీరు చూసుకోండి గానీ దాన్ని కూటమి పార్టీలకు అంటగట్టవద్దని హితావు పలికారు.అసలు పాకిస్థాన్ టెర్రరిస్టుల ఘటనకు, దోమాడ ఘటనకు లింకు పెట్టి మీరు మాట్లాడటమేంటి? ఏమైనా పొంతన ఉందా?అని నిలదీశారు.

ప్రెస్మీట్లలో మానవతా దృక్పధం అంటూ పెద్ద పెద్ద మాటలు మాట్లాడుతున్న మీ మానవతా దృక్పధం ఏపాటిదో చూసుకోండి. కరోనా సమయంలో ప్రతీ ఒక్కరు మానవతా దృక్పధంతో స్పందించారు. స్వతహాగా వైద్యుడు మీరు పైగా ఆ సమయంలో ప్రజాప్రతినిధి మీరు. మీరేమైనా మానవతా దృక్పధంతో స్పందించారా ఆనాడు? ప్రజలకొచ్చిన సంక్షోభాన్ని మీ సంక్షేమంగా మలచుకున్నారుఅని విమర్శించారు.

Bhavya Sai
PHOTO & VIDEO FILMING
Event Photo & Videography
Best Price
Photos & Videos Delivered
with in 24 Hrs...
Press Events PRO in Vizag
CELL 9948511438

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal Registration No. VSP / 96/ 2024 - 26.
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

విలేఖరులు కావలెను
రాజమండ్రి, చాగల్లు,
నిడదవోలు,
దేవరపల్లి మండలాలకు
విలేకరులు కావలెను.
మేనేజర్
విశాఖ సమాచారమ్
సెల్: 9100986584, 9553574250

RNI No.52722/90 సంపుటి:35 సంచిక :183 విశాఖపట్నం, 2 మే 2025 శుక్రవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.5.00

# ఆంక్షలు తీరేలా.. అమరావతి



**అన్ని వర్గాలూ గర్వంగా చెప్పుకొనేలా రాజధానిని నిర్మిస్తాం**

**పనుల పునఃప్రారంభ వేడుకకు కూటమి శ్రేణులు కదలిరావాలి**

**ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపు**

**మోదీ పర్యటనపై మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, కార్యకర్తలతో టెలికాన్ఫరెన్స్**

**అమరావతి, విశాఖ సమాచారమ్ :** 'తెలంగాణ ప్రజలు మా హైదరాబాద్, కర్ణాటక వాళ్లు మా బెంగళూరు, తమిళనాడు వాసులు మా చెన్నై అంటారు. మన రాష్ట్ర ప్రజలు కూడా మా అమరావతి అని గర్వంగా చెప్పేలా రాజధానిని నిర్మిస్తాం' అని ముఖ్యమంత్రి చంద్రబాబు హామీ ఇచ్చారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల ఆకాంక్షలూ తీరే విధంగా రాజధాని నిర్మాణం జరుగుతుందని స్పష్టం చేశారు. ప్రధానమంత్రి పర్యటన నేపథ్యంలో తెదేపా మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, నేతలు, బూత్‌స్థాయి కార్యకర్తలతో ఆయన బుధవారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. 'వైకాపా ప్రభుత్వంలో విధ్వంసానికి గురైన రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చాం. దీంతో తెదేపా, జనసేన, భాజపా కూటమిని ప్రజలు 93 శాతం స్ట్రైక్ రేట్‌తో గెలిపించారు. ఇప్పటికే ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా రాజధానికి భూములు సమీకరించాం. రాష్ట్ర భవిష్యత్తు కోసం రైతులు స్వచ్ఛందంగా భూములు ఇచ్చారు. గత పాలకులు మూడు రాజధానుల పేరుతో అమరావతిని నిర్వీర్యం చేశారు. రాష్ట్ర ప్రజలు, రాజధాని రైతుల పోరాటానికి ఇప్పుడు ఫలితం లభించింది' అని అన్నారు.

**రాజధాని స్వయం ఆధారిత ప్రాజెక్టు**

'కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాజధానికి ప్రపంచ బ్యాంకు, ఏడీబీ రుణం ఇచ్చాయి. రాజధాని స్వయం ఆధారిత ప్రాజెక్టు. మూడుఏళ్లలోనే మౌలిక సదుపాయాలన్నీ కల్పిస్తాం. అమరావతి నిర్మాణం ద్వారా వచ్చే ఆదాయంతో రాష్ట్రంలో మరిన్ని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టవచ్చు' అని వివరించారు. ...(మిగతా 7లో)

# కార్మికులను ఆదుకునే బాధ్యత మాదే

- ఇసుక కొరత లేకుండా చేశాం
- శ్రీసిటీ, కర్నూలుతో ఆస్పత్రుల నిర్మాణం
- నెల్లూరు పర్యటనలో సిఎం చంద్రబాబు





**నెల్లూరు (విశాఖ సమాచారమ్) :** కార్మికులను ఆదుకునే బాధ్యత ప్రభుత్వానిదే అని సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారు. కార్మికులకు వైద్య సేవల కోసం గుంటూరు, శ్రీ సిటీ, కర్నూలులలో ఆసుపత్రులను నిర్మిస్తున్నామన్నారు. గతంలో ఇసుక దొరకకపోవడంతో కార్మికుల చాలా ఇబ్బందులు పడ్డారని, ఇప్పుడు ఉచిత ఇసుక విధానాన్ని అమలు చేస్తున్నామని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం కూడా జాతీయ ఉపాధి హామీ పథకం కింద పనులను కల్పిస్తోందని సీఎం పేర్కొన్నారు. ఈరోజు నెల్లూరు జిల్లాలో పర్యటించిన సీఎం చంద్రబాబు పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన ప్రజావేదికపై మాట్లాడారు. ఈ రోజు మే డే. ఈరోజున కార్మికులు, కష్టజీవులు గుర్తుకొస్తారు. కార్మికులను దోపిడీ చేనేకుండా అనునిత్యం వారి తరఫున పోరాడి వారికి న్యాయం చేయడానికి పునరంకితమవుతాం. మన రాష్ట్రంలో అసంఘటిత రంగంలో కార్మికులు ఎక్కువ ఉన్నారు. ఇందులో వ్యవసాయంపై ఆధారపడిన వారే అధికం. కేంద్ర ప్రభుత్వం కూడా జాతీయ ఉపాధి హామీ పథకం కింద పనులను కల్పిస్తోంది. భవన నిర్మాణరంగంలో మహిళా కార్మికులే అధికంగా ఉన్నారు. తెలుగుదేశం పార్టీ జెండాలో కార్మికుల కోసం చక్రాన్ని పెట్టారు. దానిని స్ఫూర్తిగా తీసుకొని ముందుకు వెళుతున్నాం. కేంద్ర రాష్ట్రాల్లోని ఎన్డీఏ ప్రభుత్వాలు కార్మికుల సంక్షేమం కోసం పనిచేస్తున్నాయి. గతంలో ఇసుక దొరకకపోవడంతో కార్మికుల చాలా ఇబ్బందులు పడ్డారు. ఇప్పుడు ఉచిత ఇసుక విధానాన్ని అమలు చేస్తున్నాం. దీని వల్ల సులభంగా ఇసుక దొరుకుతోంది' అని సీఎం చంద్రబాబు అన్నారు. నిర్మాణ రంగాన్ని అన్ని విధాలా ప్రోత్సహిస్తున్నాం. నాలా చట్టాన్ని కూడా రద్దు చేశా. భవనాల నిర్మాణ అనుమతులలో ఎన్నో మార్పులు తీసుకువచ్చాం అని అన్నారు.



## ఆత్మకూరులో పింఛన్లు పంపిణీ చేసిన సీఎం చంద్రబాబు

**ఆత్మకూరు:** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ఆత్మకూరులో సీఎం చంద్రబాబు స్వయంగా పింఛన్లు పంపిణీ చేశారు. స్థానిక ఎస్టీ కాలనీలో పలువురు లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి వారితో మాట్లాడారు. కుటుంబసభ్యుల బాగోగులు తెలుసుకున్నారు. తమ సమస్యలను వారు చెప్పుకోగా.. ప్రభుత్వం తరపున అందించాల్సిన సాయంపై అధికారులకు సీఎం దిశానిర్దేశం చేశారు.

## ఎంటర్‌టైన్‌మెంట్ హబ్‌గా భారత్

వేవ్స్ సదస్సు ప్రారంభంలో ప్రధాని మోడీ
హాజరైన చిత్రరంగ ప్రముఖులు

7 లో

# విశాఖకు మరో నగ

యూనిటీ మాల్‌కు 2న ప్రధాని మోదీ శంకుస్థాపన

మధురవాడలో రూ.172 కోట్లతో నిర్మాణం



యూనిట్ మాల్ ప్రతిపాదిత డిజైన్

| | |
|---|---|
| మొత్తం విస్తీర్ణం | 3.50 లక్షల చదరపు అడుగులు |
| రెండు అంతస్తుల్లో దుకాణాలు | 62 |
| రాష్ట్రంలోని జిల్లాలకు కేటాయించేవి | 26 |
| ఇతర రాష్ట్రాలు, యూటీలకు ఇచ్చేవి | 36 |
| ఒక్కో దుకాణ విస్తీర్ణం | 600-1000 చదరపు అడుగులు |

**అమరావతి (విశాఖ సమాచారమ్) :** మరో కీలక నిర్మాణానికి విశాఖ వేదిక కానుంది. దేశవ్యాప్తంగా చేనేత, హస్తకళలను ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం మంజూరుచేసిన యూనిటీ మాల్‌ను విశాఖలోని మధురవాడలో నిర్మించనున్నారు. రూ.172 కోట్లతో జీ+4 అంతస్తులతో దీన్ని నిర్మిస్తారు. తొలి విడతగా కేంద్రం రూ.86 కోట్లు మంజూరు చేసింది. ఇప్పటికే టెండర్ల ప్రక్రియ పూర్తయింది. రాజధాని అమరావతి పునర్నిర్మాణ పనుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా మే 2న ప్రధాని మోదీ.. ...(మిగతా 7లో)

## విశాఖ పార్లమెంటు సభ్యులను కలిసిన నగర మేయర్ పీలా శ్రీనివాసరావు



**విశాఖపట్నం (విశాఖ సమాచారమ్) :** మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ మేయర్ గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత మొదటిసారి విశాఖ పార్లమెంటు సభ్యులు శ్రీకర్ భరత్ ను పార్లమెంట్ సభ్యులు క్యాంపు కార్యాలయంలో నగర మేయర్ పీలా శ్రీనివాసరావు గురువారం మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్ఛాన్ని అందించి విశాఖ నగర అభివృద్ధి కై జీవీఎంసీ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా పార్లమెంటు సభ్యులు విశాఖ నగర అభివృద్ధికి , నగర సుందరీకరణకు జీవీఎంసీకి తన వంతు సహాయ సహకారాలు ఉంటాయని హామీ ఇస్తూ నగర మేయర్ గా ఆదర్శ పూరితమైన పరిపాలనను జీవీఎంసీ ద్వారా ఈ విశాఖ నగరానికి అందించాలని కోరుతూ మేయర్‌ను పార్లమెంట్ సభ్యులు అభినందించారు.

# గోడ నిర్మాణంలో నిలువెత్తు నిర్లక్ష్యం

**వైదిక సిబ్బంది వద్దన్నా అడ్డగోలుగా కట్టేశారు**

**మూర్ఖంగా వ్యవహరించిన పర్యాటక శాఖ**

**హడావుడిగా చేపట్టిన పనులే కొంప ముంచాయి**



**విశాఖపట్నం, సింహాచలం (విశాఖ సమాచారమ్) :** సింహాచలం కొండపై రిటెయినింగ్ వాల్ నిర్మాణం వద్దంటూ.. వైదిక సిబ్బంది అభ్యంతరం చెప్పారు. అక్కడ కట్టకూడదని సూచించారు. అయినా పర్యాటక శాఖ ఇంజినీరింగ్ విభాగం మా ప్రణాళిక అంతేనంటూ మూర్ఖంగా వ్యవహరించింది. ఆఘమేఘాలపై గోడ పనులు చేపట్టింది. సిమెంట్ బ్రిక్ తీసుకుని నలిపితే ఇసుకలా రాలి కిందపడేంత నాసిరకంగా నిర్మించింది. చివరకు అదే గోడ అప్పన్న చందనోత్సవానికి వచ్చిన ఏడుగురు భక్తుల ప్రాణాలు బలిగొంది. సింహాచలం దేవస్థానాన్ని 'ప్రసాద్' పథకం కింద అభివృద్ధి చేసేందుకు కేంద్రం నిధులు కేటాయించింది. ప్రాజెక్టు డీపీఆర్ 2021లో పూర్తవగా, 2022 డిసెంబరు 14న తుది మంజూరు చేశారు. 2023లో టెండర్లు పిలిచి, గుత్తేదారుకు పనులు అప్పగించారు. 'అనంతరావు అండ్ కో' కంపెనీ పేరుతో గుత్తేదారు లక్ష్మణరావు రూ.54.04 కోట్ల అంచనాతో పనులు చేపట్టారు. బృహత్ ప్రణాళిక అమలు విషయంలో దేవాదాయ, పర్యాటక శాఖల మధ్య సమన్వయలోపం.. కొన్ని మార్పుచేర్పులతో పనులు జాప్యమయ్యాయి. ఎట్టకేలకు ఈ పనులకు 2024 మార్చి 7న వర్చువల్ విధానంలో ప్రధాని మోదీ శంకుస్థాపన చేశారు.

**ఏప్రిల్ 20 నాటికి నిర్మాణంలో ఉన్న గోడ కాంక్రీట్‌తో కాకుండా.. సిమెంటు ఇటుకలతో..**

చందనోత్సవం ...(మిగతా 7లో)



## 'కుల గణన' నిర్ణయంపై వైఎస్ జగన్ హర్షం

**గుంటూరు (విశాఖ సమాచారమ్) :** జన గణనతో పాటే కుల గణన చేయాలన్న కేంద్రం నిర్ణయంపై వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. గురువారం తన ఎ?క్స్ ఖాతాలో చేసిన పోస్టులో ఆయన ఈ అంశాన్ని ప్రస్తావించారు. అలాగే.. వైఎస్సార్‌సీపీ హయాంలో కుల గణనను నిర్వహించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. కుల గణన చేయాలనే కేంద్రం నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాను. 2021లోనే మా ప్రభుత్వ హయాంలోనే కుల గణనపై తీర్మానం చేశాం. జనవరి 2024లో గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా దేశంలో మొట్టమొదటి బీసీ కుల గణనను నిర్వహించాం. కుల గణన ద్వారా వెనుకబడిన, అణగారిన వర్గాలకు మరింత సంక్షేమాన్ని అందించవచ్చు. సమాజంలోని అన్ని వర్గాలకు నిజమైన సామాజిక న్యాయాన్ని, అభివృద్ధిని అందించటంలో ఇది ఇది కీలకమైన అడుగు అని వైఎస్ జగన్ అభిప్రాయపడ్డారు.

# మైనింగ్ ఆపేస్తే ఆకాశం ఊడిపడదు..

**ఓబుళాపురం కేసులో సుప్రీంకోర్టు వ్యాఖ్యలు**



**దిల్లీ:** మైనింగ్ ఆపివేసినంత మాత్రాన ఆకాశం ఏమీ ఊడి పడదు.. దానివల్ల పర్యావరణానికి మేలేనని జస్టిస్ అభయ్ ఎస్.ఓక పేర్కొన్నారు. ఓబుళాపురం మైనింగ్ కార్పొరేషన్ ఖనిజ తవ్వకాలను సస్పెండ్ చేస్తూ.. రాష్ట్ర ప్రభుత్వం 2009 నవంబరు 25న జారీ చేసిన జీఓ నెం.723ను కొట్టేస్తూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు 2010 ఫిబ్రవరి 26న జారీచేసిన ఉత్తర్వులపై అదే ఏడాది ఏపీ ప్రభుత్వం దాఖలు చేసిన ఎస్-ఎల్‌పీపై బుధవారం జస్టిస్ ఉజ్జల్ భూయాన్‌తో కలిసి విచారించిన సందర్భంగా జస్టిస్ అభయ్ ఎస్.ఓక ఈ వ్యాఖ్యలు చేశారు. 2010లో సుప్రీంకోర్టు ఇక్కడి మైనింగ్ కార్యకలాపాలపై స్టే విధించి, ఆ తర్వాత విచారణలో అంతర్రాష్ట్ర సరిహద్దులు, మైనింగ్ లీజుల హద్దులను నిర్ధారించాలని కేంద్ర సాధికార సంస్థ (సీఈసీ), సర్వే ఆఫ్ ఇండియాలను ఆదేశించింది.

**గత వైకాపా ప్రభుత్వంలో..**

అంతర్రాష్ట్ర సరిహద్దు వివాదాలు పరిష్కారమైనందున ఈ ప్రాంతంలో మైనింగ్‌కు అనుమతిస్తే తమకు అభ్యంతరం ...(మిగతా 7లో)

## కార్పొరేటర్ బొండా జగన్నాథంను కలిసిన కసిరెడ్డి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):–** శ్రీరామ దివ్యాంగుల ఉద్యమ సేవా సంఘ అధ్యక్షులు కసిరెడ్డి అర్జున నిన్న 87 వార్డు కార్పొరేటర్ బొండా జగన్నాథంను కలిసి వారు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను వివరించారు .ఇళ్ల స్థలాలు, రేషన్ 35 కేజీల బియ్యం కల్పించాలని కోరారు. తెలుగుదేశం పార్టీ అనుబంధ భాగం దివ్యాంగులకి చోటు కల్పించాలని ఆయనను కోరారు.

## మేణ్ణి సోధరులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే తలారి



**తాళ్లపూడి, (విశాఖ సమాచారమ్):–** తాళ్లపూడి మండలం అన్నదేవరపేట గ్రామ వాసి మేణ్ణి సురేష్ నాయనమ్మ మేణ్ణి బంగారమ్మ ఇటీవల స్వర్గస్తులైనారు .మాజీ ఎమ్మెల్యే తలారి వెంకట్రావు మేణ్ణి సోదరులను పరామర్శించి, చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆయనతో పాటు అన్నదేవరపేట గ్రామ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ,చల్లా వెంకట రాజారావు ,రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి పిట్ట శ్రీను ,కొవ్వూరు మండల పరిషత్ అధ్యక్షులు జొన్నకూటి పోసి రాజు , మాజీ ఎస్సీ సెల్ అధ్యక్షులు శివ గంగా రావు తదితర నాయకులు పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎం ని కలిసిన ఆల్ ఇండియా సైకిల్ యాత్ర యాత్రికుడు పెంటారావు




**బుచ్చయ్యపేట, (విశాఖ సమాచారమ్):–** బుచ్చయ్య పేట మండలం పొట్టిదోర పాలెం గ్రామానికి చెందిన కొల్లిమల్ల పెంటారావు పుట్టికతో చెవిటి, మూగ తను డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వీర అభిమాని ఆయన గెలవాలని అసెంబ్లీలో అడుగు పెట్టాలని ఆయన కోసం, సనాతన ధర్మం కోసం ఆల్ ఇండియా సైకిల్ యాత్ర చేశాడు. ఈ సందర్భంగా బుధవారం మంగళగిరి పార్టీ ఆఫీస్ లో కొల్లిమల్ల పెంటారావు మూగవాడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కలిసి పొట్టిదోరపాలెం శ్రీ స్వయంభు నాగలింగేశ్వర స్వామి ఆలయం ప్రత్యేకత కోసం మొబైల్ ఫోన్లో చూపించడం జరిగింది. ఆలయం కు రోడ్డు మార్గం కోసం చూపించాడు. ఆలయం దగ్గరికి తప్పకుండ వస్తానని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మాట ఇచ్చారు.

# ఒక రూపాయి ఖర్చు పెట్టకుండా పోటీకి రండి నేను సిద్ధం

## సవాల్ విసిరిన కొప్పిశెట్టి వెంకటేష్ - ఓడితే రాజకీయాలనుంచి తప్పుకుంటా - మీరు తప్పకుండా రా..? వెంకటేష్



**నక్కపల్లి, (విశాఖ సమాచారమ్):–** మండలం లోని వేంపాడు సబ్ స్టేషన్ లో విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ప్రారంభం చేయడానికి రాష్ట్ర హోమ్ మంత్రి వంగలపూడి అనిత ఆదేశాలతో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కొప్పుశెట్టి వెంకటేష్ ప్రారంభించిన విషయం తెలిసిందే, అయితే దీనిపై మండల వైసీపీ నాయకులు వార్డు మెంబర్ గెలవలేని వారు కూడా ట్రాన్స్ఫార్మర్ ప్రారంభించడం పై విమర్శించిన సంగతి కూడా తెలిసిందే, అయితే దీనిపై మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కొప్పిశెట్టి వెంకటేష్ స్పందించి మండల కేంద్రమైన టిడిపి పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ,వార్డ్ మెంబర్ కాలేని వాళ్లు కూడా విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ప్రారంభం చేయడం ఏంటని వైసిపి వాళ్ళు స్టేట్మెంట్ ఇచ్చారని అయితే ట్రాన్స్ఫార్మర్ ప్రారంభించడానికి రాష్ట్ర హోమ్ మంత్రి వంగలపూడి అనిత ఆదేశాల మేరకు మా నాయకులు అందరం వెళ్ళామని అందులో ఆ ఏరియా సర్పంచ్ మార్కెట్ యార్డ్ చైర్మన్,టిడిపి నాయకులు కూడా ఉన్నారని తెలిపారు.అలాగే నాలుగు రోజుల క్రితం పత్రికా స్టేట్మెంట్ లోనే చెప్పానని రాష్ట్ర హోమ్ మంత్రి అనిత వద్దకు రైతుల వెళ్లి తమ కష్టాలను ఆమెతో చెప్పుకున్నారని దీనిపై ఆమె వేంపాడు సబ్స్టేషన్లో 5 మెగా వాట్ల ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయమని ఆదేశాలు ఇవ్వడం జరిగిందని,అయితే వైసిపి నాయకులు అది మేము పెట్టాము మేమే ప్రారంభం చేయాలి చెప్పడం అది చాలా దుర్మార్గమని మొన్న పత్రిక ప్రకటనలోనే తెలుపమని అన్నారు. వార్డు మెంబర్ కూడా కాలేనోడు అని వైసిపి వాళ్లు స్టేట్మెంట్ ఇచ్చారు అయితే మీరు మర్చిపోయావేమో ఇద్దరం కలిసి ఒకేసారి పోటీ చేసాం ఇద్దరం ఒకేసారి గెలిచామని నువ్వు చందనాడ లో నేను బుచ్చిరాజుపేట లో డైరెక్టర్లుగా గెలిచామని, అదే నువ్వు నేను ఎన్నికల్లో పోటీ చేయడం అని తర్వాత ఎప్పుడైనా నువ్వు ఎన్నికల్లో పోటీ చేసావా అని ఒకవేళ పోటీ చేస్తే ఇద్దరం నక్కపల్లిలో పోటీ చేద్దాం మీ వాళ్ళు కానీ నా వాళ్లు కానీ ఎక్కడ కూడా ఒక రూపాయి ఖర్చు పెట్టకుండా నక్కపల్లి ఏ గుడిలోనైనా ప్రమాణం చేసి పోటీ చేద్దాం, ఇందులో ఎవరు ఓడిపోతే వారు రాజకీయాల నుంచి శాశ్వతంగా తప్పుకుందాం అని నేను రెడీగా ఉన్నానని ,నువ్వు రెడీయా అని వెంకటేష్ సవాల్ విసిరారు. రాజకీయాల్లో విలువలు కాపాడుకోవాలని నోటికి ఏది వస్తే అది మాట్లాడుకూడదని రాజకీయంలో డబ్బులు సంపాదించుకోవడం, దాచుకోవడం రాజకీయం కాదని, మన వెనక ఎంతమంది మంచిగా మాట్లాడుకుంటున్నారో అన్నదే నేను రాజకీయాల్లో నేర్చుకున్నానని వెంకటేష్ ఈ సందర్భంగా తెలిపారు.అలాగే డబ్బులు సంపాదించుకోవడం నేర్చుకోలేదని నా వెనక ఎంతమంది ఉన్నారు నన్ను ఎంతమంది నిజాయితీగా ఉన్నాడు అని అనుకుంటున్నారు, అన్నదానిపై ఉన్నాను కానీ డబ్బు కోసం కాదని నీలాగా అడ్డదారులు తొక్కుతూ అవినీతి పనులు చేస్తూ డబ్బు సంపాదించాలంటే ఎప్పుడో సంపాదించే వాడిని అన్నారు. మన వెనకాల పదిమంది మంచి చెప్పుకోవాలి కానీ చెడు చెప్పుకోకూడదని అన్నారు. నువ్వు డబ్బులు సంపాదించి మండలం లో కానీ నక్కపల్లిలో కానీ ఎన్ని అవినీతి పనులు జరగయో ప్రజలకు తెలుసని మండలంలో మీ గురించి ఏం చెప్పుకుంటున్నారో మా గురించి ఏం చెప్పుకుంటున్నారో ప్రజలకు బాగా తెలుసు అని పేర్కొన్నారు. అనిత ను డమ్మీ అని అంటున్నారు అనిత అంత పవర్ ఫుల్ హోం మంత్రిని మీరు ఎప్పుడైనా చూశారా మీ ప్రభుత్వంలో ఇద్దర హోం మంత్రులుగా చేశారని పేపర్లో చెప్పుకోవడం తప్ప ఎవరితోటైనా సమీక్ష జరిపిన సందర్భం ఉందా అని ప్రశ్నించారు. అలాంటిది మా పవర్ ఫుల్ హోంమంత్రి అనిత కోసం మాట్లాడడం సరి కాదని అన్నారు. మా నాయకుడిని నాయకులని ప్రమోట్ చేసుకుంటూ ముందుకు వెళ్తామని, మీలాగా మా వెనకాల ఉన్న నాయకులు మాపై శాపనార్ధాలు పెట్టి పోలేదని అన్నారు. ఎమ్మెల్యే పదవిని నా చేతుల్లో ఉంచుకోవాలని నేను ఏనాడూ ఆలోచన చేసుకోలేదని కేవలం మా నాయకురాల్ని మా మంత్రులని, మా ఎమ్మెల్యేల్ని ప్రమోట్ చేసుకుంటూ వాళ్ల విలువలను మేము కాపాడుతూ మా విలువలను కాపాడుకుంటున్నామని తెలిపారు. మీలాగా దౌర్జన్యాలు చేసి పగ, ప్రతీకారాలు తీర్చుకునే రాజకీయాలు మేము చెయ్యలేదని, దేనికైనా మీరు రెడీ అయితే నేను రెడీ అని విమర్శించారు. అలాగే తెలుగుదేశం పార్టీ కోసం మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ 42 సంవత్సరాలు చరిత్ర అని 24 సంవత్సరాలు అధికారంలో ఉందని, గుర్తు చేశారు. అలాగే మీ పార్టీ చరిత్ర 20 సంవత్సరాల్లో ఐదు సంవత్సరాలే అధికారంలో ఉందని రాజశేఖర్ రెడ్డి కొడుకు కదా అని ఏదో చేస్తాడని ప్రజల నమ్మి అధికారం ఇస్తే రాష్ట్రాన్ని సర్వ నాశనం చేసి ప్రజలను అనాధలను చేసిన ఘనత మీ వైసిపి పార్టీకే ఉందని అన్నారు. తెలుగుదేశం పార్టీ చరిత్ర దేశ రాజకీయాల్లో చక్రం తిప్పిందని, కేంద్ర పార్లమెంట్లో ప్రధాన ప్రతిపక్ష పాత్ర పోషించిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని, అలాంటి పార్టీపై మీరు కానీ మీ పార్టీ కానీ మాట్లాడడానికి అర్హత లేదని ఈ సభ ముఖంగా తెలియ జేస్తున్నానని అన్నారు. అలాగే ఈ సవాల్ కి మీరు కట్టుబడి ఉండండి అని నేను కట్టుబడి ఉన్నానని మీరు ఏది చెప్తే దానికే పోటీ చేద్దాం ఒక రూపాయి ఖర్చు పెట్టకుండా పోటీ పెట్టండి ఓడిపోతే ఇద్దరం రాజకీయం మానేద్దామని, సవాల్ విసిరారు. డబ్బులు ఉన్నాయని ఏది పడితే మాట్లాడటం సరికాదని తెలుసుకుని మాట్లాడాలని పత్రిక ముఖంగా తెలియజేస్తున్నానని అన్నారు.

## అమరావతి ప్రధాని సభకు బయలుదేరిన టిడిపి కూటమి నాయకులు




**జి.మాడుగుల, (విశాఖ సమాచారమ్):–** రాష్ట్ర రాజధాని రెండో పునఃపారంభోత్సవానికి వస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ గారి జి మాడుగుల మండలం నుంచి భారీగా తెలుగు కూటమి తమ్ముళ్లు తరలి రావాలని ఎం పి పి లొంబోరి అప్పలరాజు మండల పార్టీ అధ్యక్షులు వంటల కొండలరావు ఆధ్వర్యంలో తరలి వెళ్లారు. అమరావతిలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ల ఆధ్వర్యంలో సభ జరుగుతున్నందున జి మాడుగుల ఎంపీపీ లొంబోరి అప్పలరాజు, మండల పార్టీఅధ్యక్షులు వంత ల కొండలరావు తో పాటు తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు బయలుదేరి వెళ్లారు.ఈ సభకు ఎన్డీఏ సభ్యులు తెలుగుదేశం, జనసేన ,బిజెప సభ్యులు యావన్మంది కూటమి నాయకులు తరలివెళ్లారు. జిమాడుగుల మండలం నుంచి బస్సు ఏర్పాటు చేసామని ముఖ్య నాయకులు తెలిపారు.

## మే 3 నుండి చోడవరంలో ఉషూ మార్షల్ ఆర్ట్స్ లో ఉచిత శిక్షణ శిబిరం



**చోడవరం, (విశాఖ సమాచారమ్):–** ఆంధ్రప్రదేశ్ క్రీడాపాధికార సంస్థ మరియు అనకాపల్లి జిల్లా క్రీడా ప్రాధికారి సంస్థ ఆదేశాల మేరకు మే 3 తారీకు నుండి నెల రోజులు పాటు చోడవరం గణేష్ డిఫెన్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఉషూ మార్షల్ ఆర్ట్స్ లో 16 సంవత్సరాల లోపు బాల బాలికలకు ఉచిత శిక్షణ ఇవ్వబడుతుందని గణేష్ డిఫెన్స్ అకాడమీ డైరెక్టర్ పుల్లేటి గణేష్ తెలియజేశారు ప్రతిరోజు ఉదయం 6 గంటల నుండి ఎనిమిది గంటలకు వరకు సాయంత్రం ఐదు గంటల నుండి 6 గంటల వరకు శిక్షణ కొనసాగుతుందని శిక్షణ అనంతరం అనకాపల్లి జిల్లా క్రీడపాధికార సంస్థ ద్వారా ధ్రువపత్రాలు అందజేయడం జరుగుతుందని జిల్లా క్రీడా అధికారి రమణ గారు తెలియజేశారు ఆసక్తి కలిగిన బాల బాలికలు ఆధార్ కార్డు జిరాక్స్ మరియు రెండు ఫోటోలు తో గణేష్ డిఫెన్స్ అకాడమీ కి సంబంధించిన ఈ నంబర్లను 9642081090, 81069 01731 సంప్రదించవలసిందిగా తెలియజేశారు.

## నిబంధనలు పాటించని రావికమతం వెంకటేశ్వర టాకీస్ సీజ్





**రావికమతం, (విశాఖ సమాచారమ్):–** మండల కేంద్రం లోని వెంకటేశ్వర టాకీస్ ని తాసిల్దార్ వెంకటేస్వరావు గురువారం సీజ్ చేసారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిబంధన లకు వ్యతిరేకం గా లీజు దారుడు సినిమాహాలు నడుపుతున్నారని.లైసెన్స్ రెన్యువల్ చేయించకపోవడం పరిసరాలు పరిశుభ్రంగా ఉండకపోవడం బాత్రూంలో సరిగ్గా లేకపోవడం దుర్వాసన రావడం వంటి కారణాలతో సీజ్ చేస్తున్నామని తెలిపారు.

## ఉద్యోగాలు ఇప్పిస్తామని లక్షలు కాజేసిన ముఠా అరెస్ట్ కొత్తకోట ఎస్సై



**రావికమతం, (విశాఖ సమాచారమ్):–** కాకినాడ జిల్లా కోటనందూరు మండలం మరియు గ్రామానికి చెందిన కే విద్యాసాగర్, ఎం శ్రీను అనే ఇద్దరు వ్యక్తులు వీఆర్వో ఉద్యోగం ఇప్పిస్తానని అనకాపల్లి జిల్లా రావికమతం మండలం కొత్తకోటకు చెందిన ఎర్రా శ్రీను వద్ద నుంచి 6 లక్షల రూపాయలు తీసుకుని మోసం చేశారని తెలిపారు. దీంతో బాధితుడు పోలీసులను ఆశ్రయించడంతో వారు ఏదో విధంగా అరెస్టు చేసినట్లు కొత్తకోట ఎస్సై తెలిపారు విచారణలో భాగంగా వారు ఉద్యోగాలు ఇప్పిస్తామని సుమారు 32 లక్షల వరకు దోచుకున్నట్లు తేలిందని ఆయన అన్నారు.



# పద్మ అవార్డులకు దరఖాస్తుల ఆహ్వానం

## జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్



**జి.మాడుగుల/పాడేరు, (విశాఖ సమాచారమ్):-** భారత ప్రభుత్వ మినిస్ట్రీ ఆఫ్ హోమ్ ఎఫైర్స్ వారు జనవరి 26న భారత రిపబ్లిక్ డే దినోత్సవం పురస్కరించుకుని వివిద రంగాలలో (ఆర్ట్, సోషల్ వర్కు, పబ్లిక్ ఎఫైర్స్, సైన్స్ అండ్ ఇంజనీరింగ్, ట్రేడ్ అండ్ ఇండస్ట్రీ, మెడిసన్, లిటరేచర్ అండ్ ఎడ్యుకేషన్, సివిల్ సర్వీసు, స్పోర్ట్స్) అత్యున్నత కృషి, సేవలను అందించిన విశిష్ట ప్రతిభావంతుల నుండి పద్మ అవార్డుల కొరకు నామినేషన్ లు/ దరఖాస్తు లను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. అర్హత, ఆసక్తి గల దరఖాస్తు చేయ దలచినవారు "ఆన్ లైన్" పద్ధతిన మాత్రమే నిర్ణీత నమూనాలో, వెబ్ సైట్ లో తెలిపిన విధంగా ఆయా రంగాలలో చేసిన సేవలను ఆదారిత డాక్యుమెంటేషన్ తో, పొందుపరుస్తూ నామినేషన్ లు / దరఖాస్తులు సమర్పించాలని సూచించారు. ఆయా రంగాలలో, అత్యున్నత కృషి స్వచ్ఛందంగా విశేష సేవలు అందించి జాతీయ, రాష్ట్రీయ అవార్డులు పొందిన, జిల్లా యువత వెబ్ సైట్: https://awards.gov.in ద్వారా దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఆన్లైన్ లో చేసిన దరఖాస్తు ప్రతిపాదనల జిరాక్స్ కాపీతో బాటు సాఫ్ట్ కాపీ విశాఖపట్నంలో ఉన్న జిల్లా యువజన సంక్షేమ అధికారి/ముఖ్యకార్యనిర్వాహణ అధికారి, సెట్విస్ కార్యాలయము, యువజన భవన్, మహారాణిపేట, వార్కి జూన్ పదవ తేదీలోగా సమర్పించాలని కోరారు. ఇతర వివరములకు కార్యాలయము పనివేళల్లో సెట్విస్ కార్యాలయంలో సంప్రదించవచ్చున్నారు.

# కులగణనతో అన్ని వర్గాలకు న్యాయం

## బీసీ నేత పైడారావు



**అనకాపల్లి (విశాఖ సమాచారమ్):-** కులగణన సర్వేచేయుటకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నిర్ణయం తీసుకున్నందుకు ఆల్ ఇండియా బిసి ఫెడరేషన్ ఉమ్మడి విశాఖ జిల్లా అధ్యక్షులు విల్లూరిపైడారావు అభినందనలు తెలిపారు.

కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వలన ఎస్టి ఎస్సి, బిసి మైనార్టీ వర్గాలకు న్యాయం జరుగుతుందని పైడారావు అన్నారు .

రాష్ట్ర ప్రభుత్వాలు చిత్తశుద్ధితో కులగణన సర్వే విజయవంతం చేయాలని గ్రామ యూనిటీగా తీసుకొని గణాంకాలు తయారు చేస్తే అందరికీ న్యాయం జరుగుతుందని పైడారావు అభిప్రాయపడ్డారు.ఈ సర్వే వల్ల ప్రతి గ్రామంలోనూ ఏ కులం వారు ఎంతమంది ఉన్నారు అన్నది సర్వే రిపోర్ట్ ప్రకారం వెల్లడి అవుతుందని దీనివలన అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని కుల గణన సర్వే ను వెంటనే పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని విల్లూరి కోరారు.

# హనుమంతవాకలో కారును ఢీకొన్న లారీ




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):-** హనుమంతవాక జంక్షన్లో లారీ కారుని ఢీకొంది. ఈ ప్రమాదంలో కారు వెనుక భాగమంతా నుజ్జయింది. డైరీఫాం నుంచి వెంకోజిపాలెం వెళ్లే రహదారి మార్గం మధ్యలో ఈ ప్రమాదం జరిగింది. ఉదయం ట్రాఫిక్ తక్కువ ఉండటంతో ఎలాంటి అవాంఛనీయ ఘటన జరగలేదు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని ట్రాఫిక్ నియంత్రణ చేశారు. లారీ అతివేగమే ప్రమాదానికి కారణమని వాహనదారులు తెలిపారు.

# గంటాను కలిసిన డీసీఎంఎస్ చైర్మన్ బాలాజీ



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):-** జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ గా నియమితులైన కోట్నీ బాలాజీ - భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావును ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. పార్టీని అధికారంలోకి తీసుకురావ డానికి కష్టపడిన యువతకు విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ సారథ్యంలో నామినేటెడ్ పదవుల్లో పెద్దపీట వేస్తున్నారని గంటా పేర్కొన్నారు. ప్రభుత్వానికి మంచి పేరు తీసుకు వచ్చేలా పని చేయాలని సూచించారు. ఈ సందర్భంగా బాలాజీని శాలువా కప్పి సన్మానించారు.

# ప్రారంభమైన త్రిసభ్య.. కమిటీ విచారణ

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):-** విశాఖ జిల్లా సింహాచలంలోని సింహాద్రి అప్పన్న స్వామి చందనోత్సవంలో జరిగిన ప్రమాద ఘటనపై ఏపీ ప్రభుత్వం విచారణ కమిషన్ గురువారం ప్రారంభమైంది. ఈ మేరకుఘటన స్థలం కు త్రీ సభ్య విచారణ కమిటీ చేరకున్నారు. వారిలో పురపాలక శాఖ ముఖ్యకార్యదర్శి ఎస్.సురేష్ కుమార్ అధ్యక్షతన కమిషన్.కమిషన్ లో సభ్యులుగా సీనియర్ ఐపీఎస్ అధికారి ఆకే రవికృష్ణ, జలవనరుల శాఖ ఇంజినీర్ ఇన్ చీఫ్ వెంకటేశ్వరరావు.లోటు పాట్లు పై 72 గంటలు లో నివేదిక కమిటీ సభ్యులు. ఇవ్వనున్నారు. వారితో పాటుగా విశాఖ నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ సంక బ్రత బాక్చిఆలయ నిర్వహణ కార్యనిర్వాహన అధికారులు తదితరులు ఉన్నారు.

# రేపు రాష్ట్ర మన్యం బంద్ విజయవంతం చేయండి




**అరకులోయ, (విశాఖ సమాచారమ్):-** రేపటికి జరిగే రాష్ట్ర మన్యం బంద్ విజయవంతం చేయాలని ఆదివాసీ ప్రత్యక డీఎస్సీ సాధన కమిటీ ఆధ్వర్యంలో అరకువేలి గిరిజన సంఘం భవనంలో గోడ పత్రిక విడుదల చేశారు.

ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాలదేవ్ గిరిజన ఉద్యోగుల సంఘం జిల్లా నాయకులు వంతాల అరుణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన మెగా డీఎస్సీ ఏజెన్సీ ఐటిడిఎ పరిధిలో 766 పోస్టుల్లో ఆదివాసులకు దక్కేది కేవలం 42 పోస్టులు మాత్రమే. రూల్ ఆఫ్ రిజర్వేషన్స్ అమలు చేయడంతో ఆదివాసీ యువతకు తీవ్ర అన్యాయం జరిగింది. 94% నివాసం ఉ న్న గిరిజనులకు 6 శాతం ఉద్యోగాలు, 6% నివాసం ఉన్న గిరిజనేతరులకు 94% ఉ ద్యోగాలు కేటాయించడాన్ని ఆదివాసీ ప్రత్యక డీఎస్సీ సాధన కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నది.జి.ఓ నెం 3 వలన ఆదివాసీ యువతకు 100% ఉద్యోగ కల్పన హక్కు కల్పించింది. జి.ఓ నెం 3 రద్దుతో ఆదివాసీల ఉద్యోగ అవకాశాలు అందక ఆదివాసీలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఏజెన్సీలో 100% ఉద్యోగ ఉపాధ్యాయ నియామక చట్టం చేస్తానని ఇచ్చిన హామీ అమలు చేయాలని ఆదివాసీ ప్రత్యక డీఎస్సీ సాధన కమిటీ మే 2 తేదిన రాష్ట్ర వ్యాప్త మన్యం బంద్ ఆదివాసీ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన మెగా డిఎస్సీలో అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరులో 400 పోస్టులకు గాను ఆదివాసీలకు కేటాయించింది 24 పోస్టులు మాత్రమే. రంపచోడవరం, చింతూరు, కె.ఆర్.పురం, ఐటిడిఎ పరిధిలో 1035 పోస్టులకు గాను ఆదివాసీలకు కేటాయించింది 61 మాత్రమే పార్వతీపురం, సీతంపేట, ఐటిడిఎ పరిధిలో ఆదివాసీలకు దక్కింది 10 పోస్టులు మాత్రమే. రాష్ట్ర ప్రభుత్వం మెగా డీఎస్సీ ప్రకటించి ఆదివాసీలను దగా చేసింది. ఏజెన్సీలో 100% ఉద్యోగ, ఉపాధ్యాయ నియామక చట్టం సాధనకు 2025 మే 2న జరిగే "బంద్"లో అన్ని వర్గాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని ఆదివాసీ ప్రత్యక డీఎస్పీ సాధన కమిటీ విజ్ఞప్తి చేస్తుంది.

ఈ కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు కిల్లో జగనాధం హరి సహదేవ్ డి ఎల్ ఓ జిల్లా నాయకులు కొర్రా ప్రసన్న ఆదివాసీ పరిరక్షణ సమితి అధ్యక్షుడు చట్టు మోహన్ పెసా కమిటీ సభ్యులు ఎం రమేష్ రాజ్ కుమార్ డీఎస్పీ అభ్యర్థులు గుజ్జెల సురేష్ మోహన్ రమేష్ పాల్గొన్నారు.

# సిఐటియు అధ్వర్యంలో ఘనంగా మే డే దినోత్సవం




**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్ ప్రతినిధి):-** అనకాపల్లి మే డే దినోత్సవం ఘనంగా జరిగింది. సిఐటియు కార్యాలయం వద్ద సిఐటియు జిల్లా అధ్యక్షులు కె.లోకనాధం, బేవరేస్ ఎంప్లాయిస్ యూనియన్ వద్ద గంటా శ్రీరామ్, కోండారావు, మున్సిపల్ కార్యాలయం వద్ద వై. ఏసురాజు, బాటా సెంటర్ వద్ద ముఠా కార్మిక సంఘం నాయకులు బీశెట్టి అప్పారావు, ఆర్.ఎ ఆర్ ఎస్ వద్ద కె. నందేశ్వరరావు, బైపాస్ వద్ద ట్రాఫిక్ ఎస్ఐ డి.శేఖర్ జెండా ఆవిష్కరణలు చేయడం జరిగింది. పార్సల్ కార్యాలయం, శంకరం గ్రామంలో గుడౌన్, బిఎస్ఎన్ఎల్ కార్యాలయం, కార్మికులు భవన నిర్మాణ కార్మికులు పార్క్ సెంటర్ లోను, ఏపీఎస్ఆర్టీసీ డిపో వద్ద, ఆర్టీసీ కార్మికులు, జీవీఎంసీ యుజిడి కార్మికులు ఘనంగా మేడే పతాకావిష్కరణలు ఉత్సవంగా నిర్వహించడం జరిగింది. 13 సెంటర్లు వద్ద మేడే దినోత్సవాలు జరపడం జరిగింది. ఈ సందర్భంగా బిస్కెట్లు, మజ్జిగ పంపిణీ చేశారు. బాటా సెంటర్ నుంచి నాలుగు రోడ్ల వరకు ర్యాలీ చేసి అనంతరం బహిరంగ సభ జరగడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు కె.లోకనాధం మాట్లాడుతూ కార్మిక హక్కుల కోసం ఐక్యంగా పోరాటాల నిర్వహించాలని పిలుపునిచ్చారు. ముఠా కార్మికులకి సమగ్ర చట్టం చేయాలని, కార్మికుల హక్కుల కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. మున్సిపల్ కార్యాలయం వద్ద సిఐటియు జిల్లా కార్యదర్శి ఆర్.శంకరరావు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, కాంట్రాక్టు అవుట్సోర్సింగ్ కార్మికులందరికీ పర్మినెంట్ చేయాలని, జివిఎంసిలో కాళీ పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు, బేవరేజ్ డిపో వద్ద, బైపాస్ ముఠా కార్మికుల ఉద్దేశించి సిఐటియు నాయకులు గంటా శ్రీరామ్ మాట్లాడుతూ అమెరికాలో గల చికాగో నగరంలో కార్మికుల పోరాట సందర్భంగా కాల్పులు జరపగా మృతి చెందిన కార్మిక ప్రాణ త్యాగం చేసిన త్యాగమూర్తుల స్పూర్తిగా మేడో దినోత్సవం ప్రపంచవ్యాప్తంగా జరుగుతుందని ఇది పాలకవర్గాలకు కార్మికుల సత్తా తెలియజేస్తూ కార్మికుల హక్కులు పరిష్కారం చేయాలని కార్మిక ఐక్య పోరాటాలకు దిక్సూచిగా మేడే దినోత్సవం జరుపుకోవడం జరుగుతుందని అన్నారు. ఇదే సంకల్పంతో కార్మికులందరూ ఐక్యతగా మరిన్ని పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో టి.సురేషు, వారాది సత్యనారాయణ, మంద రాము, కాంద్రేగుల రాంబాబు, యర్రంశెట్టి శివకుమార్, సంతోష్, అజయ్, నూకరాజు,కె. అప్పలరాజు, మజ్జి శంకర్రావు, పి.ఎన్.వి పరమేశ్వరరావు, అల్లు రాజు, చలపతి, బి.నూక అప్పారావు, కె. తేలయ్యబాబు, బిఎస్ఎన్ఎల్ నాయులు అప్పారావు, బిల్డింగ్ వర్కర్ సూర్యనారాయణ, ఆశ వర్కర్స్ సూర్యకళ, రమణమ్మ పంచాయతీ ఎర్రబెల్లి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# అద్భుత ప్రతిభకు "భారత సన్మాన" అవార్డు

## కలగర్ల సాహితికి జాతీయ గౌరవం




**నర్సీపట్నం టౌన్, (విశాఖ సమాచారమ్):-** దేశంలోని ప్రతిభావంతుల్ని గుర్తించి సన్మానించే ఉద్దేశంతో ప్రెస్ క్లబ్ వెల్ఫేర్ వరల్డ్ వైడ్ ఫౌండేషన్ (న్యూఢిల్లీ) నిర్వహిస్తున్న అవార్డుల మహోత్సవంలో అనకాపల్లి జిల్లా కొత్తకోటకు చెందిన యువ సాహస క్రీడాకారిణి కలగర్ల సాహితి ప్రతిష్టాత్మక "భారత సన్మాన" అవార్డు అందుకున్నారు. చిన్ననాటి నుండే స్విమ్మింగ్ లో అపారమైన నైపుణ్యం ప్రదర్శిస్తూ, అనేక జాతీయ, అంతర్జాతీయ పోటీల్లో పతకాలు సాధించిన సాహితి, తాను తలపెట్టిన ప్రతి రంగంలో అసాధారణ ప్రతిభను ప్రదర్శించింది. సముద్రతీరంలో జరిగిన ఘటనలో ప్రాణాలకి తెగించి ఇద్దరు చిన్నారులను రక్షించిన ఆమె, ధైర్య సాహసాలకు నిలువెత్తు నిదర్శనంగా నిలిచింది. ఈ విశేష సేవకు గుర్తింపుగా రాష్ట్రపతి చేతుల మీదుగా జాతీయ సాహస బాలిక అవార్డు లభించింది. 24 గంటల పాటు నీటిపై తేలియాడుతూ, వందలాది జల యోగాసనాలను ప్రదర్శించిన సాహితి, శారీరక ధైర్యం, మానసిక స్థైర్యం, నిరంతర సాధనతో ఆమె ఒక్క క్రీడాకారిణిగా మాత్రమే కాకుండా, దేశానికి గర్వకారణమైన ప్రతిభావంతురాలిగా నిలిచింది. ఈ ఘనతకు గుర్తింపుగా ఇంటర్నేషనల్ సోషల్ అవార్డు సర్వేలో భాగంగా ఆమెకు "భారత సన్మాన" అవార్డు ప్రకటించడంపై విశాఖపట్నంలోని ఆమె విద్యాసంస్థ యాజమాన్యం, సహచర విద్యార్థినులు, గ్రామ ప్రజలు, కుటుంబ సభ్యులు ఆమెకు అభినందనలు తెలిపారు.

తన విజయానికి తోడ్పడిన ప్రతి ఒక్కరికీ సాహితి కృతజ్ఞతలు తెలిపింది. దేశం కోసం మరింత పేరు తీసుకొచ్చే విధంగా సాధన చేస్తానని ఆమె తెలిపారు.

# మేడే స్ఫూర్తితో కార్మికుల అక్రమ తొలగింపును అడ్డుకుంటాం

## మేడే ప్రతిజ్ఞ చేసిన ఏఐటియుసి




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):-** మేడే స్ఫూర్తితో విశాఖ ఉక్కు లో కాంట్రాక్టు కార్మికుల అక్రమ తొలగింపును అడ్డుకుంటామని ఏ ఐ టి యు సి రాష్ట్ర సమితి సభ్యుడు డాక్టర్ బూసి వెంకట రావు అన్నారు.

139 వ మే దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ రోజు ఉక్కు లేబర్ గేటు వద్ద జరిగిన కార్యక్రమంలో పరిశ్రమను , తమ ఉద్యోగాలను కాపాడుకోవడానికి మేడే స్ఫూర్తితో పోరాటం ఉదృతం చేస్తామని ప్రతిజ్ఞ చేశారు..అనంతరం వెంకట రావు మాట్లాడుతూ అర్ధంతరంగా వేల సంఖ్యలో కార్మికుల తొలగింపుకు యాజమాన్యం కుట్రలు పన్నుతోందని , మెడికల్ టెస్టులు , ఆఫ్ లైన్ పాస్ లు అలవెన్సులు నిలిపివేతలతో స్టీల్ కాంట్రాక్టు లేబర్లను మానసిక వత్తిడి యాజమాన్యం గురిచేస్తుందని ఈ భయ పెట్టే పద్ధతి మానుకోవాలని హెచ్చరించారు .. కార్మికుల తొలగింపు కు స్వస్తి చెప్పి నిలిపి వేసి ఆపేసిన అలవెన్సులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు..

విశాఖ జిల్లా సమితి సభ్యుడు చుక్కా శ్రీనివాస రావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పిలక అప్పల రెడ్డి, జీ తిరుపతి రావు, సూర్యారావు , సారధి, మూర మహేశ్, లగు పూర్తి, తుఫాన్ బిరువా, తులసి, చిన తల్లి తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి సభ్యత్వ నమోదు కార్డుల పంపిణీ

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):-** పట్టణంలోని 84 వ వార్డులో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్డులను వార్డు ఇంచార్జ్ మాదంశెట్టి నీలబాబు ఆధ్వర్యంలో ఇంటింటికి సభ్యత్వం నమోదు కార్డు ట్యాగ్ తో పాటు 194 వ బూత్ లో 163 మంది సభ్యులకు అందజేశామని అనకాపల్లి పార్లమెంటు ఆర్గనైజింగ్ కార్యదర్శి కుప్పిలి జగన్ తెలియజేశారు. అలాగే 195,196 బూత్ లకు సంబంధించి సభ్యత్వం నమోదు చేసుకున్న వారందరికీ కూడా అందజేస్తామని జగన్ అన్నారు. ఈ కార్యక్రమంలో బోడి వెంకటరావు అయిత అప్పలనారాయణ సారిపల్లి శ్రీనివాసరావు కాంద్రేగుల జగదీష్ కసిరెడ్డి కొండలరావు ముగ్గు తమ్మారావు కెల్లక శ్రీనివాసరావు ఎం రాజా కాసిన లక్ష్మి ఏనుగుల దేవి రోమాల లక్ష్మీకాంతం తదితరులు పాల్గొన్నారు.



# విద్య, ఉద్యోగ పరీక్షల ప్రత్యేకం!

## డీఎస్సీ - సోషల్ (స్కూల్ అసిస్టెంట్)

### భారతదేశం - భౌగోళిక స్వరూపాలు (10 వ తరగతి)

54. థార్ ఎడారి ఆరావళి పర్వతాల వర్షాచ్ఛాయ ప్రాంతంలో ఉంది.
55. రాజస్థాన్లో ఎక్కువ భాగం థార్ ఎడారితో నిండి ఉంది
56. థార్ ఎడారిలో ఉన్న ఒకే ఒక నది - లూని నది.
57. దేశంలో అత్యంత పొడవైన ఇందిరా గాంధీ కాలువ (650 కిలోమీటర్లు) థార్ ఎడారికి నీళ్లు అందిస్తుంది.
58. పడమటి తీర మైదానం రాణ్ ఆఫ్ కచ్ వద్ద మొదలయ్యి కన్యాకుమారి వరకు ఉంటుంది.
59. తూర్పు తీర మైదానం కంటే పడమటి తేడా మైదానం వెడల్పు ఎక్కువ.
60. పడమటి తీర ప్రాంత మైదానంను మూడు భాగాలుగా విభజింపవచ్చును. 1). కొంకణ్ తీర ప్రాంతం :- ఇది ఉత్తర భాగం . మహారాష్ట్ర , గోవాలో విస్తరించి ఉంది. 2) కెనరా తీర ప్రాంతం:- ఇది మధ్యభాగం. కర్ణాటకలోని తీరం దీని కిందకు వస్తుంది. 3) మలబార్ తీరం :- ఇది దక్షిణ భాగం. ప్రధానంగా కేరళలో ఉంది.
61. బంగాళాఖాత తీర ప్రాంతం ఒడిశాలోని మహానది నుంచి మొదలయ్యి తమిళనాడులోని కావేరి డెల్టా వరకు విస్తరించి ఉంది.
62. బంగాళాఖాత తీర ప్రాంతాలను ఒడిస్సాలో ఉత్కల్ తీరం , ఆంధ్రప్రదేశ్లో సర్కార్ తీరం, తమిళనాడులో కోరమండల్ తీరం అని అంటారు.
63. ఒడిశాలో చిలక సరస్సు, ఆంధ్ర ప్రదేశ్లో కొల్లేరు, పులికాట్ చెరువులు ఉన్నాయి.
64. భారతదేశంలో రెండు ద్వీప సమూహాలు ఉన్నాయి . ఒకటి అండమాన్ , నికోబార్ దీవులు. రెండవది అరేబియా సముద్రంలో లక్ష ద్వీప దీవులు.
65. అండమాన్, నికోబార్ దీవులు సముద్రం నుంచి పైకి వచ్చిన శిఖర ప్రాంతాలు.
66. నార్కొండం , బారెన్ దీవులు అగ్ని పర్వతాల వల్ల ఏర్పడ్డాయి.
67. భారతదేశ దక్షిణాది అంచు నికోబార్ దీవిలోని ఇందిరా పాయింట్ దగ్గర ఉంది .2004 లో వచ్చిన సునామీలో ఇది ముంపునకు గురి అయింది.
68. లక్ష ద్వీప దీవులు (32 చ.కిలోమీటర్లు) ప్రవాళ భిత్తికల (కోరల్ ) నుండి ఏర్పడ్డాయి.

**- డా.పి.వి.రామ్, ఎం.ఏ, బి.ఈడి, పి.హెచ్.డి**
**విశాఖ సమాచారమ్ 9553574250**

## పంచాయతీరాజ్ వ్యవస్థ

9. 73వ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా రాజ్యాంగంలో చేర్చిన షెడ్యూల్ ఏది?
ఎ) 9వ షెడ్యూల్
బి) 10వ షెడ్యూల్
సి) 11వ షెడ్యూల్
డి) 12వ షెడ్యూల్
**జవాబు: సి**

10. పంచాయతీరాజ్ చట్టం ప్రకారం ఒక పంచాయతీకి గడువు కాలం ఎంత?
ఎ) 3 సంవత్సరాలు
బి) 4 సంవత్సరాలు
సి) 5 సంవత్సరాలు
డి) 6 సంవత్సరాలు
**జవాబు: సి**

11. పంచాయతీ ఎన్నికలు నిర్వహించే అధికారిగా ఎవరు ఉన్నారు?
ఎ) రాష్ట్ర గవర్నర్
బి) జిల్లా కలెక్టర్
సి) రాష్ట్ర ఎన్నికల సంఘం
డి) రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి
**జవాబు: సి**

12. గ్రామ సభకు అధ్యక్షత వహించే అధికారి ఎవరు?
ఎ) సర్పంచ్
బి) ఎంపీటీసీ
సి) ఎంపీపీ
డి) జిల్లా పరిషత్ ఛైర్మన్
**జవాబు: ఎ**

13. పంచాయతీరాజ్ వ్యవస్థలో ఆర్థిక నిధుల గురించి సిఫార్సులు చేయడం ఎవరి బాధ్యత?
ఎ) ఎన్నికల సంఘం
బి) ప్రణాళిక సంఘం
సి) ఆర్థిక సంఘం
డి) గ్రామ సభ
**జవాబు: సి**

14. పంచాయతీరాజ్ దినోత్సవాన్ని ప్రతి ఏటా జరిపేలా నిర్ణయించిన ప్రధాని ఎవరు?
ఎ) నరేంద్ర మోదీ
బి) అటల్ బిహారి వాజ్పేయి
సి) డా. మన్మోహన్ సింగ్
డి) ఇందిరా గాంధీ
**జవాబు: సి**

15. పంచాయతీరాజ్ వ్యవస్థకు సంబంధించి రాజ్యాంగ సవరణ ఎన్ని సంవత్సరాల్లో జరిగింది?
ఎ) 1992
బి) 1975
సి) 2001
డి) 1985
**జవాబు: ఎ**

2nd pages11.qxd 5/1/2025 10:46 PM Page 6



# పరవాడలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి



**పరవాడ, (విశాఖ సమాచారమ్):-** అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా అనకాపల్లి జిల్లా అధ్యక్షురాలు పిట్ల మాణిక్యం పరవాడ గ్రామంలో బుధవారం అర్ధరాత్రి సంత బయలు వద్ద తేలు పైడిరాజు పాన్ షాప్ కు గుర్తు తెలియని వ్యక్తులు నిప్పంటించటంతో మొత్తం ఖాళీ బూడిద అయిందని, గతంలో కూడా పలు షాపులకు ఇదే మాదిరిగా నిప్పు పెట్టి కాల్చి బూడిద చేస్తున్నారని, వ్యాపారస్తులు వాపోతున్నట్లు మాణిక్యం తెలిపారు. ఇకనైనా పంచాయతీ పెద్దలు సంత బయలు కూడలి వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని మాజీ సర్పంచ్ చుక్క రామునాయుడు కోరారు. ఇది చాలా దుర్మార్గం ప్రభుత్వం ఇలాంటి పనులు చేస్తున్న వారిపై తగు చర్యలు తీసుకోవాలని , వీరందరికీ నష్టపరిహారం అందివ్వాలని మాణిక్యం అన్నారు.

# కోనకు గంటా అభినందన



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):-** జిల్లా కేంద్ర సహకార బ్యాంకు (డీసీసీబీ) చైర్మన్ గా నియమితులైన కోన తాతారావు గురువారం భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావును ఆయన స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలిశారు. రాజకీయాల్లో సుదీర్ఘ అనుభవమున్న తాతారావు సారథ్యంలో బ్యాంకు అభివృద్ధి పథంలో నడుస్తుందని గంటా పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రైతులకు బ్యాంకు భరోసాగా నిలవాలని సూచించారు. సీనియర్ నేత గంటా శ్రీనివాసరావు సలహాలు, సూచనలతో బ్యాంకు పురోభివృద్ధికి కృషి చేస్తానని కోన తాతారావు చెప్పారు. ఈ సందర్భంగా కోన తాతారావును గంటా సన్మానించి అభినందించారు.

# టీడీపీ గ్రామ కమిటీ ఏర్పాటు



**నక్కపల్లి, (విశాఖ సమాచారమ్):-** మండలం లోని గొడిచెర్ల గ్రామంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు,నవ్యాంధ్రప్రదేశ్ సృష్టికర్త మరియు రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలు మేరకు,రాష్ట్ర హెూం మరియు విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి వర్యులు.శ్రీమతి వంగలపూడి అనిత ఆదేశాల మేరకు నక్కపల్లి మండల ఉపాధ్యక్షులు (మాజీ వైస్ ఎంపీపీ) వైబోయిన రమణ ఆధ్వర్యంలో గొడిచెర్ల గ్రామంలో తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీనీ నియమించుట కొరకు సభను ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిలుగా నక్కపల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్,గింజాల లక్ష్మణరావు మరియు వెలగా శ్రీను తదితర నాయకులు విచ్చేసారు. సభలో గొడిచెర్ల గ్రామ సీనియర్ నాయకులు,యువత మరియు పార్టీ కార్యకర్తలు పాల్గొని ఈ యొక్క సభా కార్యక్రమాన్ని విజయవంతం చేసారు.

## సీనియర్ సిటిజన్ హెూమ్ భారత రాష్ట్రపతిచే వర్చువల్ గా ప్రారంభోత్సవం

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్ బ్యూరో):** కశింకోట మండలం జి.భీమవరం గ్రామంలో పావని సొసైటీ ఫర్ ది మల్టిపుల్ హ్యాండిక్యాప్డ్ అండ్ స్పాస్టిక్స్ వారు నిర్వహిస్తున్న సీనియర్ సిటిజన్ హెూమ్ ను భారత రాష్ట్రపతి వర్చువల్ గా మే2వ తేది శుక్రవారం ప్రారంభిస్తారని విభిన్న ప్రతిభావంతుల, హిజ్రాల, వయోవృద్ధుల సంక్షేమశాఖ సహాయ సంచాలకులు బి.ఆశయ్య తెలిపారు.సామాజిక న్యాయం మరియు సాధికారత మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో మే 2, 2025న సీనియర్ సిటిజన్ల రోజును జరుపుకోవడానికి మరియు వారిని గౌరవించుకోవడానికి "ఏజింగ్ విత్ డిగ్నిటీ" అనే ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని, ఈ కార్యక్రముం న్యూఢిల్లీలోని రాష్ట్రపతి భవన్లో గౌరవనీయ భారత రాష్ట్రపతి సమక్షంలో జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆంధ్రప్రదేశ్లోని అనకాపల్లి జిల్లా కశింకోట మండలం జి.భీమవరంలో పావని సొసైటీ ఫర్ ది మల్టిపుల్ హ్యాండిక్యాప్డ్ అండ్ స్పాస్టిక్స్ వారు నిర్వహిస్తున్న సీనియర్ సిటిజన్ హెూమ్ యొక్క వర్చువల్ ప్రారంభోత్సవం మే 2, 2025న ఉదయం 11:00 నుండి మధ్యాహ్నం 12:00 గంటల మధ్య న్యూఢిల్లీ లోని రాష్ట్రపతి భవన్ నుండి జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సంక్షేమశాఖ సంచాలకులు ఎ. రవిప్రకాష్ రెడ్డి, జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్, ప్రజాప్రతినిధులు, సీనియర్ సిటిజన్స్ పాల్గొంటారని తెలియజేసారు.

# ఎన్టీఆర్ భరోసా పింఛన్లు అందజేసిన జిల్లా కలెక్టర్

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్ బ్యూరో):-** పేదల సేవలో భాగంగా పంపిణీ చేస్తున్న ఎన్.టి.ఆర్. భరోసా పింఛన్లు సక్రమంగా, సకాలంలో పంపిణీ జరిగేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ అధికారులను ఆదేశించారు. గురువారం అనకాపల్లి మండలం కోడూరు పంచాయతీ ఎస్.సి. కాలనీలో ఎన్.టి.ఆర్. భరోసా పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు పెన్షను డబ్బులు అందజేసారు. పెన్షను పంపిణీకి ముందుగా ముఖ్యమంత్రి వారి సందేశం లబ్ధిదారులకు వినిపించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు లబ్ధిదారులతో మాట్లాడుతూ ప్రతినెల పెన్షన్లు సక్రమంగా అందుతున్నాయా, ప్రభుత్వం అందిస్తున్న పెన్షను డబ్బులు పూర్తిగా అందుతున్నాయా, పెన్షను అందజేస్తున్నపుడు ఎవరైనా డబ్బులు అడుగుతున్నారా వంటి వివరాలు అడిగి తెలుసుకున్నారు. పెన్షన్లు అందుకున్నప్పుడు డబ్బులు సరిచూసుకోవాలని తెలిపారు. లబ్ధిదారులు పెన్షన్లు పంపిణీ ప్రక్రియపై సంతృప్తి, సంతోషం వ్యక్తంచేసారు. అనంతరం జిల్లా కలెక్టరు అధికారులతో మాట్లాడుతూ పెన్షన్లు పంపిణీ తొలిరోజే పూర్తిచేయుటకు కృషిచేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో డి.ఆర్.డి.ఎ. ప్రాజెక్టు అదికారి కె.శచీదేవి., మండల అభివృద్ధి అదికారి నర్సింగరావు, గ్రామ సర్పంచ్ సేనాపతి లక్ష్మిశ్రీనివాస్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



# రూ.500 కోట్లతో పరిశ్రమల పార్కులు ఏర్పాటు

## జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్



**పాడేరు, (విశాఖ సమాచారమ్):-** జిల్లాలో రూ.500 కోట్లతో పరిశ్రమల పార్కులు ఏర్పాటుకు అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ ఆదేశించారు. జిల్లా పరిశ్రమల అధికారులు, వ్యవసాయ, ఉద్యాన వన శాఖ ట్రాన్స్కో , అధికారులతో పరిశ్రమల ఏర్పాటుపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గొలుగొండ మండలంలో పరిశ్రమల పార్కు ఏర్పాటు చేయడానికి అనకాపల్లి జిల్లా కలెక్టర్ 250 ఎకరాలను గుర్తించడం జరిగిందన్నారు. దుంబ్రిగుడ మండలం అరకులో ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంపెక్స్ నిర్మాణానికి మే 1వ తేదీన శంకుస్థాపనకు అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్లో అరకు బ్రాండ్ పేరున కాఫీ, మిరియాలు, పసుపు,చిరుధ్యాన్యాలు, ఇతర గిరజన ఉత్పత్తులను ఉత్పత్తి చేయడానికి అవకాశం ఉంటుందన్నారు. ఎం ఎస్ ఎం ఇలను ప్రోత్సహిస్తామన్నారు.పి.యం. విశ్వకర్మ, ఎం ఎస్ ఎం ఇ సర్వే, పి ఎంఇ జి.ఎ, దరఖాస్తులు స్వీకరణ, పథకాలు మంజూరు ప్రభుత్వం అందిస్తున్న రాయితీలపై , సమీక్షించారు.ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల అధికారి జి. రవి శంకర్, సహాయ సంచాలకులు రమణారావు, వ్యవసాయాధికారి ఎస్. బి. ఎస్.సంద్, జిల్లా ఉద్యానవన అధికారి పి.రమేష్ కుమార్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# మేడే స్ఫూర్తితో పోరాట వారసత్వం కొనసాగించాలి : సిపిఐ

- భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో అనకాపల్లి జిల్లా పార్టీ కార్యాలయం వద్ద మేడే వేడుకలు
- సిపిఐ జిల్లా కార్యదర్శి బాలేపల్లి. వెంకటరమణ



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):-** భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆధ్వర్యంలో ఘనంగా మే డే ఉత్సవాలను చెప్పారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ జెండాను ఆవిష్కరించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "కార్మికులకు పోరాడితే పోయేదేమీ లేదు, బానిస సంకెళ్లు తప్ప. ప్రపంచ కార్మికులారా ఏకంకండి!" అని ఉద్బోధించారు. పెట్టుబడిదారీ దోపిడీకి వ్యతిరేకంగా కార్మికవర్గం సంఘటితం కావాలన్న వారి పిలుపు ప్రపంచ వ్యాపితంగా శ్రమ జీవులను ఆవిర్భవానికి దారి తీసిందని. 1868లోనే ఇంగ్లీషు కార్మిక వర్గానికి ప్రాతినిధ్యం వహిస్తూ కేంద్ర కార్మిక సంస్థ ట్రేడ్ యూనియన్ ఉద్యమం ముందుగా ఇంగ్లాండు కార్మిక వర్గం సంఖ్యాపరంగా పెద్దదిగా ఉండటంతో ముందుగా ఇంగ్లండులోనే ప్రారంభమైందని. ప్రపంచ కార్మికులను ఏకం చేసే ప్రయత్నం కూడా ఇంగ్లండులోనే ప్రారంభమైందని. ఇదే కాలంలో ఫ్రాన్సు, జర్మనీలలోని కార్మిక వర్గం సైతం జాగృతమై అనేక సమ్మె పోరాటాలు నిర్వహించాయని. 1984 అక్టోబర్ 7న చికాకాలో ఏర్పడిన కార్మిక సంఘాల సమాఖ్య 1886 మే 1 నుంచి ఎనిమిది గంటల పని అమలు చేయాలని లేకపోతే సమ్మె తప్పదని అల్టిమేటం ఇచ్చిందని దాని యొక్క పోరాట ఫలితంగానే 8 గంటల పని విధానం అమల్లోకి రావడం జరిగిందని పెట్టుబడిదారులు కార్మికుల శ్రమను దోపిడీ చేసే పరిస్థితి మారాలని పనికి తగ్గ వేతనం ఇవ్వాలని ఏ రంగంలో పనిచేసే కార్మికైనా కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని లేకున్నా ఎడల పెద్ద ఎత్తున సిపిఐ గా ఉద్యమానికి శ్రీకారం చుడతామని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి రాజాన దొరబాబు, ఆర్టీసీ రిటైర్డ్ ఎంప్లాయ్ యూనియన్ నాయకులు విత్తనాల పోతురాజు, డి లక్ష్మణరావు, అల్యూమినియం ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు వీరాచారి, సిపిఐ జిల్లా నాయకులు రాజు విద్యార్థి నాయకులు బాబ్జి, ఫణింద్ర తదితరులు పాల్గొన్నారు.

# నర్సీపట్నంలో ఘనంగా "మే డే" ఉత్సవాలు

## పలుచోట్ల ఎర్రజెండా ఎగురవేసిన కార్మిక సంఘం నాయకులు



**నర్సీపట్నం టౌన్, (విశాఖ సమాచారమ్):-** నర్సీపట్నంలో "మే డే " ఉత్సవాలు గురువారం పలుచోట్ల ఘనంగా నిర్వహించారు. స్థానిక పాత బస్టాండ్, ఆర్టీసీ ఆవరణ, విద్యుత్ శాఖ డివిజన్ కార్యాలయంలోనూ, చెట్టుపల్లి లోనూ వివిధ ప్రజా సంఘాల, కార్మిక సంఘాల నాయకులు ఎర్ర జెండా ఎగురవేసి గౌరవ వందనం చేశారు. స్థానిక విద్యుత్ శాఖ డివిజనల్ కార్యాలయంలో ఓ అండ్ ఎం కార్మికుల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో డి ఈ ఈ కె.వి త్రినాధరావు ఎర్రజెండా ఎగరవేసి గౌరవ వందనం చేశారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా త్రినాధ రావు మాట్లాడుతూ, అనేకమంది వీరుల త్యాగ ఫలితమే ఈరోజు మనం జరుపుకుంటున్న మే డే అన్నారు. మే డే ఒక చారిత్రాత్మక చైతన్య దినమని, చికాగోలో ఉన్న కొంతమంది రక్త తర్పణం చేసి కేవలం తమ దేశంలో ఉండే కార్మిక వర్గానికే కాక ప్రపంచానికి అంతటికి కొత్త వెలుగును అందించారన్నారు. ప్రజల శ్రమను రోజుల తరబడి దోచుకున్న సమయంలో మేము మనుషులమే, మా శక్తికి కూడా పరిమితులు ఉంటాయని చాటి చెప్పి ఈ చాకిరీ మేం చేయలేమని పనిముట్లు కింద పడేసి ఎనిమిది గంటల పని దినం కోసం పోరాడి ప్రాణాలను సైతం తృణప్రాయంగా అర్పించారన్నారు. ఆ వీరుల త్యాగ ఫలాన్ని అనుభవిస్తున్న మనం వారి మార్గంలో నడవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఓ అండ్ ఎం సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతిభతో దూసుకుపోతున్న చైత్రదీపిక

ఏషియన్ రోలర్ స్కేటింగ్ ఛాంపియన్షిప్ పోటీలకు భారత జట్టుకు ఎంపిక



**నర్సీపట్నం టౌన్, (విశాఖ సమాచారమ్):-** దక్షిణ కొరియా లో జులై 20 నుంచి 30వ తేదీ వరకు జరిగే 20వ ఏషియన్ రోలర్ స్కేటింగ్ ఛాంపియన్షిప్ పోటీలకు నర్సీపట్నంకు చెందిన స్కేటింగ్ క్రీడాకారిణి పెదిరెడ్ల చైత్రదీపిక ఎంపికైనది. గత నెల 16 నుంచి 30 వరకు మొహాలీ, పంజాబ్ లో జరిగిన భారత ఆర్టిస్టిక్ రోలర్ స్కేటింగ్ జట్టు ఎంపిక పోటీలో చైత్రదీపిక యూత్ కేటగిరి పెయిర్ స్కేటింగ్ లో మెరుగైన ప్రతిభ చాటి భారత జట్టులో స్థానం సాధించింది. చైత్ర తన ప్రతిభను వరుసగా మూడవ సారి అంతర్జాతీయ స్థాయిలో మరిన్ని పతకాలు సాదించడానికి అవకాశం వచ్చింది. భారతదేశం తరుపున స్కేటింగ్ లో అంతర్జాతీయస్థాయిలో రాణించి ఎక్కువ పతకాలు సాధించి దేశానికి, రాష్ట్రానికి, జిల్లాకు గొప్ప పేరు తేవాలని పలువురు అధికారులు, ప్రజాప్రతినిదులు, క్రీడా అభిమానులు, స్నేహితులు, ప్రవాస ఆంధ్రులు, మరియు కుటుంబసభ్యులు ఆకాంక్షించారు.

# ఆయిల్ మిల్లులో దొంగతనం చేసిన వ్యక్తి అరెస్ట్



**నర్సీపట్నం, (విశాఖ సమాచారమ్):-** గత నెల 24రాత్రి స్థానిక ఇందిరా మార్కెట్ లోని శ్రీ లక్ష్మీ బాలాజీ ఆయిల్ మిల్ షాపులో నాలుగు నూనె డబ్బాలు చోరీ చేసిన వ్యక్తిని బుధవారం అరెస్టు చేశామని నర్సీపట్నం పట్టణ సీఐ జి గోవిందరావు తెలిపారు . దొంగతనం ఘటనపై ఆయిల్ మిల్లు షాపు యజమాని చుక్కల వెంకటరమణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తులో భాగంగా నూనె డబ్బాలు చోరీ చేసిన స్థానిక బొంతు వీధికి చెందిన నందా సాయిరాం ను అరెస్టు చేసి అతని వద్ద నుండి నాలుగు ఆయిల్ డబ్బాలు రికవరీ చేసి, నిందితుడైన సాయిరాం ను జ్యుడీషియల్ రిమాండ్ కు పంపించామని సీఐ వెల్లడించారు.

# మేడే సందర్భంగా ఉచిత కంటి వైద్య శిబిరం




**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):-** మండలంలోని మూల పేట గ్రామం లో మే డే సందర్భంగా తాపీ మేస్త్రి సంఘం ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోన లక్ష్మణ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. గురువారం జరిగిన వైద్య శిబిరం కార్యక్రమాన్ని జిల్లా కమిషనర్ ఆఫ్ లేబర్( డీసీఎల్ ) వసంతరావు ప్రారంభించారు. సుమారు 80మంది కార్మిక కుటుంబాలు డాక్టర్ అరుణ పరీక్షలు చేశారు. కార్యక్రమం లో శంకర్ ఫౌండేషన్ సభ్యులు పూసర్ల రాజా, కార్మిక సంఘం అధ్యక్షులు చీర అప్పలరాజు,కార్యదర్శి మారేడి పూడి సత్యనారాయణ, నాయకులు గుమ్మాలనాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# మేడే సందర్భంగా ఎర్రజెండా ఎగురవేత



**రావికమతం, (విశాఖ సమాచారమ్):-** మే డే సందర్భంగా మేడే జండా ఆవిష్కరణ కార్మికుల నడుమున ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఠా కార్మికులతో రావికమతం మెయిన్ సెంటర్లో జెండా ఎగరవేసారు. అలాగే ఆశ వర్కర్ల అందరూ రావికమతం పిహెచ్సి దగ్గర మేడే జెండా ఎగర వేసారు.ఈ కార్యక్రమంలో ముఠా కార్మికులు, ఆశా వర్కర్లు వి సత్యవతి సిఐటియు మండల కన్వీనర్ తదితరులు పాల్గొన్నారు.

# కొమ్మంగిలో ఉపాధి హామీ పనులు పరిశీలన

## ఎంపిడిఓ శ్రీనివాసరావు



**చింతపల్లి, (విశాఖ సమాచారమ్):-** మండలం లోని కొమ్మంగి గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించడం జరిగిందని చింతపల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారి యుఎస్ వి శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కొమ్మంగి పంచాయతీ నందు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా జరుగుతున్న పలు అభివృద్ధి పనులను,అలాగే ఫారం పౌండ్స్ పనులను పరిశీలించినట్లు తెలిపారు. ఈ క్రమంలో సిబ్బంది నుండి పనులకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకోవడం జరిగిందన్నారు అలాగే మాస్టర్ వెరిఫికేషన్ కూడా చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఇందులో భాగంగా గతంలో జరిగిన పనులను కూడా పరిశీలించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధి సిబ్బంది,గ్రామస్తులు తదితరులు పాల్గోన్నారు.

# భర్త చనిపోయిన మరుసటి నెలకే పెన్షన్ మంజూరు

## మండల ప్రధాన కార్యదర్శి తోట దొరబాబు

**కొయ్యూరు, (విశాఖ సమాచారమ్):-** కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ఎంతో ప్రతిష్టాత్మకమైన కొత్త పెన్షన్ విధానానికి శ్రీకారం చుట్టిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దయవల్ల భర్త చనిపోయిన మరుసటి నెలే, పెన్షన్ ఇవ్వడం తెలుగుదేశం పార్టీ గొప్పదనం అని టిడిపి మండల ప్రధాన కార్యదర్శి తోట దొరబాబు అన్నారు.గతంలో భర్త చనిపోతే భార్యకి వితంతు పెన్షన్ రావాలంటే ఎన్నో సంవత్సరాలు పట్టేది కానీ నారా చంద్రబాబు నాయుడు .పవన్ కళ్యాణ్.కొత్త నిర్ణయాన్ని తీసుకుని భర్త చనిపోయిన భార్యకు మరుసటి నెలలోనే పెన్షన్ ని మంజూరు చేయడం ఎంతో శుభ పరిణామం అని అలాగే తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు ఇలాంటి ఎన్నో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకుని వెళ్లి పార్టీని మరింత బలేపేతం చేయాలని రేపు వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలవాలంటే ఇవన్నీ ప్రజల్లోకి తీసుకుని వెళ్లాలని మండల పార్టీ ప్రధాన కార్యదర్శి, క్లస్టర్ ఇంచార్జ్ తోట దొరబాబు అన్నారు.ఈ కార్యక్రమంలో మేడిపోయిన సత్తిబాబు, బెల్లంకొండ రాజు, సచివాలయం సర్వేయర్ పాల్గొన్నారు.



# అమరావతిని నాశనం చేశారు..

## జగన్‌పై హోం మంత్రి అనిత ఫైర్



**కృష్ణా, (విశాఖ సమాచారమ్) :** భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీ అమరావతి పర్యటన సందర్భంగా గన్నవరం నియోజకవర్గంలో హోం మంత్రి వంగలపూడి అనిత సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు, ఇతర నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హోం మంత్రి వంగలపూడి అనిత మీడియాతో మాట్లాడారు. అమరావతి పునర్నిర్మాణ కార్యక్రమం కోసం ప్రధాని నరేంద్ర మోదీ అమరావతి వస్తున్నారని తెలిపారు. కూటమి నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రధానమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఆంధ్ర రాష్ట్రంలో గన్నవరానికి ఒక ప్రత్యేక చరిత్ర ఉందని అన్నారు. గత జగన్ ప్రభుత్వంలో నాయకులు ఎన్ని ఇబ్బందులు పెట్టినా, ఎన్ని కేసులు పెట్టిన మళ్లీ తెలుగు దేశం పార్టీకే అధికారాన్ని పట్టం కట్టారని గుర్తుచేశారు. గత వైసీపీ ప్రభుత్వంలో 2019 నుంచి 2024 వరకు అమరావతిని నాశనం చేశారని మండిపడ్డారు. గతంలో ప్రధాని నరేంద్ర మోదీ , ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేతుల మీదగా ప్రారంభమైన అమరావతిని వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని ధ్వజమెత్తారు. జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత అమరావతి గురించే పట్టించుకోలేదని మండిపడ్డారు. ఇప్పుడు మళ్లీ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, సీఎంగా నారా చంద్రబాబు నాయుడు చేతులమీదుగా ఏపీ రాష్ట్ర రాజధాని అమరావతి పునర్నిర్మాణం జరగడం ఇది చాలా శుభ సూచకమని హోం మంత్రి వంగలపూడి అనిత పేర్కొన్నారు.

# మైనింగ్ ఆపేస్తే ఆకాశం ఊడిపడదు..

(మొదటి పేజీ తరువాయి)

లేదని గత వైకాపా ప్రభుత్వంలో అప్పటి గనుల శాఖ డైరెక్టర్ జి.వెంకట్‌రెడ్డి 2022 ఆగస్టు 13న సుప్రీంకోర్టుకు అఫిడవిట్ సమర్పించారు. అప్పటి ఏపీ ప్రభుత్వ వైఖరితో విభేదిస్తూ అమైకస్‌క్యూరీ అదే నెల 20న సుప్రీంకోర్టులో అఫిడవిట్ దాఖలు చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకొని ఏకపక్షంగా గనుల తవ్వకాలకు అనుమతులు ఇవ్వకుండా.. ఏవైనా ఆదేశాలు జారీ చేసేముందు అన్నిపక్షాల వాదనలనూ పరిగణనలోకి తీసుకోవాలని కోరారు. ఆ తర్వాతి నుంచి ఈ కేసు విచారణ వాయిదా పడుతూ వచ్చింది.

**క్షేత్రస్థాయిలో హద్దులను నిర్ధారించాలి**

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో గత వైకాపా సర్కారు దాఖలు చేసిన అఫిడవిట్‌తో విభేదిస్తూ.. వివాదాస్పద గనుల్లో మైనింగ్‌కు అవకాశం ఇవ్వకుండా, క్షేత్రస్థాయిలో వాటి హద్దులను నిర్ధారించిన తర్వాతే ముందుకు వెళ్లేలా ఉత్తర్వులివ్వాలని కోర్టుకు విజ్ఞప్తి చేస్తూ గత జనవరిలో అఫిడవిట్ దాఖలు చేసింది. "లీజు ప్రాంతం, రక్షిత అటవీ ప్రాంతం హద్దులను ఇంతవరకు నిర్ధారించలేదు. 2011 జనవరి 7న సీఈసీ సమర్పించిన నివేదిక, అమైకస్‌క్యూరీ అఫిడవిట్‌లో ప్రస్తావించిన అంశాలను దృష్టిలో ఉంచుకొని క్షేత్రస్థాయిలో హద్దులను నిర్ణయించాలి. అందుకు కోర్టు తగిన ఉత్తర్వులు జారీ చేయాలి" అని ఏపీ ప్రభుత్వం కోర్టును కోరింది. ఈ కేసు బుధవారం విచారణ సమయంలోనూ ఏపీ ప్రభుత్వం తరఫున హాజరైన సీనియర్ న్యాయవాది ఇదే విషయాన్ని న్యాయస్థానం దృష్టికి తెచ్చారు. దీంతో న్యాయమూర్తి జస్టిస్ అభయ్ ఎస్.ఓక జోక్యం చేసుకుంటూ.. ఈ కేసును తాము పూర్తిస్థాయిలో వినాల్సి ఉందని చెప్పి వాయిదా వేశారు. ఆ సమయంలో మహాబలేశ్వరప్ప కంపెనీ తరఫున సీనియర్ న్యాయవాదిబసవప్రభు జోక్యం చేసుకుంటూ తమ మైనింగ్ లీజు గడువు ముగియనుందని, దాన్ని పునరుద్ధరించే అంశాన్ని పరిశీలించాలని కోరగా న్యాయమూర్తి జస్టిస్ ఓక స్పందిస్తూ.. "తవ్వకాలు ఆపినంత మాత్రాన ఆకాశం ఊడిపడదు. అది పర్యావరణానికి మేలే" అని వ్యాఖ్యానిస్తూ విచారణ ముగించారు.

# ఘనంగా మే డే వేడుకలు

## 4 కి.మీ. రిక్షా తొక్కిన మంత్రి నిమ్మల

### పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లులో ఘనంగా నిర్వహించిన మే డే వేడుకలు

**పాలకొల్లు, (విశాఖ సమాచారమ్):** పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లులో మే డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి నిమ్మల రామానాయుడు పాల్గొన్నారు. కార్మికులతో కలిసి మండుటెండలో నాలుగు కిలోమీటర్లు ఆయన రిక్షా తొక్కారు. అనంతరం శ్రామికులకు టీషర్టులు, టవళ్లు పంపిణీ చేశారు.



# 11 ఎంఎస్ఎంఈ పార్కులను ప్రారంభించిన సీఎం చంద్రబాబు



**ఆత్మకూరు (విశాఖ సమాచారమ్) :** రాష్ట్రంలో తొలిదశలో పూర్తిచేసిన 11 ఎంఎస్ఎంఈ పార్కులను సీఎం చంద్రబాబు ప్రారంభించారు. శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ఆత్మకూరు నియోజకవర్గం నారంపేటలో నిర్వహించిన కార్యక్రమంలో వర్చువల్‌గా ప్రారంభోత్సవం చేశారు. రూ.216 కోట్లతో ఈ 11 పార్కులను ప్రభుత్వం పూర్తిచేసింది. దీంతో పాటు మరో 39 ఎంఎస్ఎంఈ పార్కులను రూ.376 కోట్లతో అభివృద్ధి చేస్తోంది. పూర్తయిన పార్కులు అనకాపల్లి, పీలేరు, రాజానగరం, బద్వేల్, గన్నవరం, పాణ్యం, డోన్, ఆత్మకూరు (నారంపేట), దర్శి, పుట్టపర్తి నియోజకవర్గాల్లో ఉన్నాయి. వీటితో పాటు రాంబిల్లిలోని ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్‌ను(ఎఫ్ఎఫ్‌సీ) సీఎం ప్రారంభించారు. 2028 నాటికి రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో ఒకటి చొప్పున 175 ఎంఎస్ఎంఈ పార్కులను ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.

# ఆంక్షలు తీరేలా అమరావతి

(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాద్ అభివృద్ధిలో తెదేపా పాత్ర చెరగనిదని గుర్తు చేశారు. హైదరాబాద్ వల్లే తెలంగాణ రాష్ట్రానికి ఆదాయం వస్తోందని అన్నారు.

**ఏపీకే దేశంలో అత్యధిక పెట్టుబడులు**

'ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మే 2న రాజధాని అమరావతి పనుల పునఃప్రారంభ కార్యక్రమానికి వస్తున్నారు. రాజధానిలో చేపట్టే రూ.49,040 కోట్ల పనులకు శంకుస్థాపన చేస్తారు. దీనితో పాటు రాష్ట్రంలోని డీఆర్‌డీవో, డీపీఐఐటీ, ఎన్‌హెచ్ఏఐ, రైల్వేకు సంబంధించి రూ.57,962 కోట్ల విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తారు. ఈ కార్యక్రమానికి రాష్ట్రంలోని తెదేపా శ్రేణులతో పాటు జనసేన, భాజపా కార్యకర్తలు కదిలిరావాలి' అని చంద్రబాబు పిలుపునిచ్చారు. 'ఆర్థిక కష్టాలున్నా.. ఈ 10 నెలల్లో పెద్దఎత్తున అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చేపట్టాం. పోలవరం ప్రాజెక్టును 2027 నాటికి పూర్తి చేస్తాం. విశాఖపట్నంలో టీసీఎస్ స్థాపన ద్వారా భారీగా ఉద్యోగాలు లభిస్తాయి. కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో ముందుకెళ్తున్నాయి. భోగాపురం విమానాశ్రయాన్ని కూడా శరవేగంగా నిర్మిస్తున్నాం. శ్రీసిటీలో ఎల్‌జీ కంపెనీ రూ.5 వేల కోట్లతో పెట్టుబడులు పెట్టనుంది. దేశంలో అత్యధిక పెట్టుబడులు మన రాష్ట్రానికే వస్తున్నాయి. రాష్ట్రాన్ని సమగ్రంగా అభివృద్ధి చేసేందుకు స్వర్ణాంధ్ర విజన్-2047 రూపొందించుకున్నాం. అన్ని ప్రాంతాల అభివృద్ధే ఎన్డీయే లక్ష్యం' అని వివరించారు.

**ఉర్సాపై తప్పుడు ప్రచారాన్ని తిప్పి కొట్టాలి**

'విశాఖలో ఉర్సా కంపెనీ పెట్టుబడులు పెట్టేందుకు ఎకరం భూమి రూ.కోటి, రూ.50 లక్షలకు కేటాయించాం. 99 పైసలకే ఇచ్చామని వైకాపా నాయకులు తప్పుడు ప్రచారం చేశారు. ప్రజలకు వాస్తవాలు తెలియజేసి, తప్పుడు ప్రచారాలను తిప్పికొట్టాలి. సాక్షి మీడియాలో ఎప్పుడూ తప్పుడు వార్తలు రాస్తారు. వైకాపా నేతలు చేసిన తప్పులు ఎవరూ చేయలేదు. మద్యం, ఇసుక, గనులు, భూములు ఇలా అన్నింటిలోనూ దోచుకున్నారు' అని మండిపడ్డారు.

**వచ్చే నెలలోనే అన్నదాత, తల్లికి వందనం**

'వచ్చే నెలలోనే అన్నదాత, తల్లికి వందనం పథకాలు ప్రారంభిస్తాం. కార్యకర్తల మనోభావాలకు విరుద్ధంగా ఏ నాయకుడూ వ్యవహరించడానికి వీల్లేదు. ప్రభుత్వానికి ఎంత ప్రాధాన్యం ఇస్తానో.. కార్యకర్తలకు కూడా అంతే ఇస్తా. కష్టపడ్డ కార్యకర్తలను గుర్తించేందుకు నామినేటెడ్ పదవులు భర్తీ చేస్తున్నాం. జిల్లాల పర్యటనకు వెళ్లిన సమయంలో ఇప్పటికే 8 నియోజకవర్గాల కార్యకర్తలతో నేరుగా సమావేశమయ్యాను. పార్టీకి కార్యకర్తలే మూలస్తంభాలు. కడపలో మహానాడును ఘనంగా నిర్వహించుకుందాం. ఏ ఎన్నికలు జరిగినా ఎన్డీయేనే గెలవాలి. ప్రతి ప్రభుత్వ కార్యక్రమంలో మూడు పార్టీల కార్యకర్తలూ పాల్గొనాలి' అని వెల్లడించారు.

# ఎంటర్‌టైన్ మెంట్ హబ్‌గా భారత్

## వేవ్స్ సదస్సు ప్రారంభంలో ప్రధాని మోడీ

### హాజరైన చిత్రరంగ ప్రముఖులు



**ముంబయి :** భారత్ ఎంటర్‌టైన్ మెంట్ హబ్‌గా మారుతుందని భారత్ ప్రధాని నరేంద్ర మోడీ తెలిపారు. ముంబయిలో జరుగుతున్న వేవ్స్ సమ్మిట్‌ను మోడీ ప్రారంభించారు. వేవ్స్ సదస్సుకు సినీ ప్రముఖులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...సృజనాత్మక హబ్ గా తయారై కొత్త అవకాశాలు అందిపుచ్చుకోవాలన్నారు. సంప్రదాయ, నవతరాలను సమన్వయం చేయాలని సూచించారు. మనదేశంలో 1913 లో తొలి చిత్రం రాజా హరిశ్చంద్ర విడుదలైందన్నారు. గేమింగ్ రంగంలో యువతకు అనేక అవకాశాలు ఉన్నాయని చెప్పారు. 50 దేశాల గాయకులు కలిసి వైష్ణవ జనతో గీతం ఆలపించారని పేర్కొన్నారు. ప్రతిభ, సృజనాత్మకతల ఎకో సిస్టమ్‌ను అభివృద్ధి చేయాలని నరేంద్ర మోడీ స్పష్టం చేశారు.నాలుగు రోజులపాటు- ప్రతిష్ఠాత్మకంగా వరల్డ్ ఆడియో విజువల్ అండ్ ఎంటర్‌టైన్మెంట్ సమ్మిట్ -వేవ్స్ జరగనుండగా, ముంబై వేదికగా జియో వరల్డ్ కన్వెన్షన్ సెంటర్‌లో అట్టహాసంగా ప్రారంభమైంది.

# గోడ నిర్మాణంలో నిలువెత్తు నిర్లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

నేపథ్యంలో ప్రసాద్ పథకంలో కొన్ని పనులు ఇటీవల చేపట్టారు. రూ.11.68 కోట్లతో ప్రయాణికులు వేచి ఉండే హాలు, రిటెయినింగ్ వాల్ నిర్మించేందుకు నిర్ణయించారు. దర్శనం అనంతరం మాడవీధుల్లోని జోడుభద్రాల వద్ద నుంచి దుకాణ సముదాయం మీదుగా బస్టాండుకు వెళ్లేందుకు మెట్లు నిర్మించారు. ఎత్తైన ప్రదేశం నుంచి నేరుగా మెట్లు నిర్మించకుండా 'టి' ఆకారంలో రెండు వైపులా మార్గాలుండేలా కట్టారు. ఈ మెట్లు కలిసేచోట సుమారు 12 అడుగుల ఎత్తులో రిటెయినింగ్ వాల్ నిర్మించారు. అక్కడ గోడ వద్దని వైదికులు సూచించినా పర్యాటకశాఖ అధికారులు పెడచెవిన పట్టారు. గోడను కాంక్రీట్‌తో నిర్మించకుండా.. సిమెంటు ఇటుకలతో హడావుడిగా కట్టేశారు. వర్షాలతో గోడ వద్ద నీరు చేరితే అది నిలబడుతుందా లేదా అనీ ఆలోచించలేదు. పది రోజుల కిందట కూడా గోడ నిర్మాణం ప్రాథమిక దశలోనే ఉంది. చందనోత్సవం దగ్గరపడుతుండటంతో హడావుడిగా గోడ కట్టేసి, మెట్లకు టైల్స్ అతికించి వారం రోజుల క్రితమే వినియోగంలోకి తెచ్చారు. అందులో నాణ్యతను పరిశీలించిన వారే లేరు.

**నాణ్యతలేమి.. ఆపై వాననీటి ఉద్ధృతి**

ఈ గోడను పునాది సైతం తవ్వకుండా భూమిపై సిమెంటు ఇటుకలు పేర్చుకుంటూ కట్టేసినట్లు కొన్ని ఫోటోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి. గుత్తేదారు సరిగా ప్లాస్టరింగ్, క్యూరింగ్ కూడా చేయలేదు. బుధవారం కుండపోత వర్షానికి ఎగువ ప్రాంతాల నుంచి పెద్దఎత్తున వాన నీరు రిటెయినింగ్ వాల్ వైపు ప్రవహించింది. గోడను ఆనుకుని ఉన్న మట్టి నీటి ఉద్ధృతికి కోతకు గురై పచ్చిగా ఉన్న నిర్మాణాన్ని బలహీనపరిచింది. అదే సమయంలో రిటెయినింగ్ వాల్‌పై ఏర్పాటు చేసిన.. టెంట్లకు సంబంధించి ఇనుప స్తంభం కూలిపోవడంతో గోడ దెబ్బతిని ఒక్కసారిగా కుప్పకూలినట్లు అంచనా వేస్తున్నారు.

# విశాఖకు మరో నగ

(మొదటి పేజీ తరువాయి)

యూనిటీ మాల్ నిర్మాణానికి వర్చువల్‌గా శంకుస్థాపన చేయనున్నారు. 2026 మార్చి నాటికి మాల్‌ను పూర్తి చేసి అందుబాటులోకి తెచ్చేలా రాష్ట్ర ప్రభుత్వం కార్యాచరణ ప్రణాళికను రూపొందించింది. కేంద్రం రూ.172 కోట్లను 50 ఏళ్ల కాలానికి వడ్డీ లేని రుణంగా ఇస్తుంది.

**5 ఎకరాల విస్తీర్ణంలో నిర్మాణం**

మధురవాడ రెవెన్యూ గ్రామం పరిధిలోని సర్వే నంబర్ 426/2లోని 5 ఎకరాల విస్తీర్ణంలో యూనిట్ మాల్ నిర్మాణానికి ప్రభుత్వం ఆమోదం తెలిపింది. రుషికొండ బీచ్‌కు 5 కిలోమీటర్ల దూరంలో కొండ ఏటవాలు ప్రాంతంలో సముద్రాన్ని ఆనుకుని నిర్మించనున్నారు. జీ+4లోని మొదటి, రెండు అంతస్తుల్లో 62 దుకాణాలను ఏర్పాటు చేయనున్నారు. వన్ డిస్ట్రిక్ట్-వన్ ప్రొడక్ట్, భౌగోళిక గుర్తింపు కింద దేశవ్యాప్తంగా ఎంపిక చేసిన ఉత్పత్తుల అమ్మకాలకు వీటిని కేటాయించనున్నారు. మూడో అంతస్తు నుంచి సముద్రాన్ని వీక్షించేలా (సీ వ్యూ) ఏర్పాటు ఉంటుంది. నాలుగో అంతస్తులో కన్వెన్షన్ హాల్, రెండు మినీ థియేటర్లు ఉంటాయి. రిటైల్ స్టోర్లు, ఫుడ్ అండ్ బెవరేజ్ ఔట్‌లెట్లు, వినోద సదుపాయాలు, ఫిట్‌నెస్ సెంటర్లు, బ్యాంకు శాఖలు, ఫర్నిచర్ స్టోర్లు కూడా వస్తాయి. వీటిపై వచ్చే ఆదాయం ఆధారంగా కేంద్రం ఇచ్చిన రుణాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీరుస్తుంది.

# సింహాచలంలో భక్తుల మరణాలు ప్రభుత్వ హత్యలే

- దీనిపై జ్యుడీషియల్ విచారణ జరిపించాలి
- ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే ఈ దుర్ఘటన : శాసనమండలి ప్రతిపక్షనేత బొత్స సత్యనారాయణ ఆగ్రహం
- ఉత్సవాలపై అయిదుగురు మంత్రులు సమీక్షించారు
- ఆ తరువాతే ఈ దుర్ఘటన జరిగింది
- ప్రచార ఆర్భాటమే తప్ప వారికి భక్తుల భద్రతపై శ్రద్ధ లేదు
- సమయం లేకపోయినా నిర్మాణాలు చేయాలని కాంట్రాక్టర్‌ను ఎవరు ఆదేశించారు
- ఈ మరణాలకు అయిదుగురు మంత్రులు బాధ్యత వహించాలి : శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ డిమాండ్



**విశాఖపట్నం (విశాఖ సమాచారమ్) :** సింహాచలం చందనోత్సవంలో జరిగిన ఏడుగురు భక్తుల మరణాలు ప్రభుత్వ హత్యలేనని శాసనమండలి ప్రతిపక్షనేత బొత్స సత్యనారాయణ మండిపడ్డారు. విశాఖపట్నం క్యాంప్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ ఈ దుర్ఘటనపై ప్రభుత్వం తక్షణం జ్యుడీషియల్ విచారణకు ఆదేశించాలని డిమాండ్ చేశారు. హైలెవల్ కమిటీ పేరుతో ఉత్సవాల ఏర్పాట్లపై సమీక్షించిన అయిదుగురు మంత్రులు నిర్లక్ష్యం, బాధ్యతారాహిత్యం వల్లే ఈ సంఘటన చోటుచేసుకుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. భక్తుల మరణాలకు ఈ మంత్రులే బాధ్యత వహించాలని అన్నారు. ఇంకా ఆయనేమన్నారంటే ... సింహాచలం చందనోత్సవం నాడు లక్షలాది మంది భక్తులు స్వామివారిని దర్శించుకుంటూ ఉంటారు. పలు రాష్ట్రాల నుంచి భక్తులు సింహాచలంకు తరలివస్తుంటారు. ప్రతిఏటా ప్రభుత్వం భక్తుల రద్దీ దృష్ట్యా ముందస్తుగా అన్ని ఏర్పాట్లను చేస్తుంటుంది. జిల్లా కలెక్టర్‌తో పాటు వివిధ శాఖల సమన్వయంతో అన్ని వసతులు, భద్రత కల్పిస్తుంటారు. ప్రతిఏటా భక్తుల సంఖ్య పెరుగుతూ వస్తోంది. నిన్న జరిగిన దుర్ఘటన చాలా బాధాకరం. ఏడుగురు దుర్మరణం పాలవ్వడానికి ప్రభుత్వ వైఫల్యమే కారణం. ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి వల్లే ఈ సంఘటన జరిగింది. ప్రచార ఆర్భాటంపై చూపించే శ్రద్ధ, భక్తుల భద్రతపై చూపించలేదు. బాధ్యతలను పక్కకుపెట్టి, వీఐపీల సేవకే అధికారులు పరిమితం అయ్యారు. భక్తులు ఎంతమంది వస్తారు, ఏర్పాట్లు ఎలా చేయాలి, భక్తుల రద్దీని ఎలా క్రమబద్దీకరించాలి, గతంలో చేసిన ఏర్పాట్ల కన్నా మెరుగైన చర్యలు చేపట్టాలనే ఆలోచనే చేయలేదు. ఏడుగురు చనిపోయిన దుర్ఘటన జరిగిన విషయం తెలియగానే మాజీ సీఎం, వైయస్‌ఆర్‌సీపీ అధ్యక్షుడు వైయస్ జగన్ హుటాహుటిన విశాఖకు వచ్చి, బాధిత కుటుంబాలను, క్షతగాత్రులను పరామర్శించారు. పార్టీ పరంగా రెండు లక్షల రూపాయలు పరిహారంగా అందించారు. బాధిత కుటుంబాలు కోరుతున్నట్లుగా వారికి ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని కూడా ఆయన డిమాండ్ చేశారు. ఈ సంఘటనపై సీఎం, డిప్యూటీ సీఎం వంటి బాధ్యత గల స్థానాల్లో ఉన్న వారు స్పందించలేదు. కానీ ప్రతిపక్ష నేతగా వైయస్ జగన్ బాధ్యతతో వ్యవహరించారు. బాధిత కుటుంబాలను పరామర్శించి ఆత్మస్థైర్యం కల్పించారు.

**హైలెవల్ కమిటీ అంటూ వచ్చిన మంత్రులు ఏం చేశారు?**

గత వారం రోజుల కిందట అయిదుగురు మంత్రులు విశాఖకు వచ్చి సింహాచలం చందనోత్సవంపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సింహాచలం క్షేత్రంలోనే వారు మీడియాతో మాట్లాడారు. సింహాచలంలో ఎన్నడూ చేయని విధంగా అయిదుగురు మంత్రులం ఏర్పాట్లపై సమీక్ష జరిపాం, భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా నిర్ణయాలు చేస్తున్నాం, చరిత్రలో కనీవినీ ఎరుగని రీతిలో ఉత్సవాన్ని నిర్వహిస్తున్నామని ప్రకటించారు. కానీ ఉత్సవంలో ఏం జరిగిందని చూస్తే, చరిత్రలో కనీవినీ ఎరుగని విధంగా విషాదాన్ని మిగిల్చింది. వారి నిర్లక్ష్యానికి ఫలితం ఏడుగురి దుర్మరణం. దీనికి మంత్రులే పూర్తి బాధ్యత వహించాలి. ఏనాడు సింహాచల క్షేత్రంలో ఇటువంటి దారుణం జరగలేదు. చిన్నచిన్న ఘటనలు మినహా ఇలా మరణాలు చోటుచేసుకోలేదు.

**చంద్రబాబు బాధ్యతారహితంగా మాట్లాడారు**

ఇక సీఎం చంద్రబాబు బాధ్యతారహితంగా మాట్లాడారు. సింహాచలంలో భారీ వర్షం కురవడం వల్లే గోడ కూలిందని తమ నిర్లక్ష్యాన్ని కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేశారు. వాతావరణశాఖలో ఎంత వర్షం కురిసిందో లెక్కలు ఉంటాయి, దానిని బయటపెట్టాలి. సంఘటన జరిగినప్పుడు భారీగా గాలులు వీచాయి, కొంత వర్షం కురిసింది. దీనిని అడ్డం పెట్టుకుని సీఎం, డిప్యూటీ సీఎంలు భారీ వర్షాలు కురిసాయంటూ తప్పించుకునే ప్రయత్నం చేశారు. దీనిపై కొద్దిగానైనా బాధగా అనిపించడం లేదా? ఇటువంటి ఘటన ప్రభుత్వానికి తలవంపులు, సిగ్గుపడే అంశం కాదా? ఇటీవలే తిరుపతిలో ఎనిమిది మంది క్యూలైన్లలో చనిపోయారు. నిన్న సింహాచలంలో ఏడుగురు చనిపోతే చీమకుట్టినట్టైనా వారికి లేదు. ముగ్గురితో అధికారుల కమిటీ వేశారు, ఎందుకు దీనిపై జ్యుడీషియల్ ఎంక్వయిరీ వేయలేదు? మంత్రుల సమీక్ష ఏం జరిగిందో, హైలెవల్ కమిటీ ఏ సూచనలు చేసిందో బయటకు వచ్చేది. ప్రభుత్వంలో పనిచేసే అధికారులతో కమిటీ వేస్తే ఏం ఒరుగుతుంది. సంఘటనా స్థలాన్ని వైయస్‌ఆర్‌సీపీ ప్రతినిధి బృందంగా పరిశీలించాం. అక్కడ నిర్మించిన గోడకు వినియోగించిన సిమెంట్ చూస్తే కనీసం దానిలో కొంచెమైనా నాణ్యత లేదు. మీడియా మిత్రులు కూడా దీనిని చూశారు. ఇంత నాసిరకంగా వారం రోజుల్లో గోడ నిర్మిస్తారా? దీనికి ఎవరు ఆదేశాలిచ్చారు. చందనోత్సవం తేదీని ఈరోజే ప్రకటించారా? హైలెవల్ కమిటీ అంటూ వెళ్ళిన అయిదుగురు మంత్రులకు ఇలా చేయకూడదని తెలియదా? ఈ గోడను ఎవరి కాలంలో కట్టారో, వైయస్‌ఆర్‌సీపీ హయాంలో కట్టారో చూస్తామంటూ బాధ్యత గల స్థానాల్లో ఉన్న వారు మాట్లాడుతున్నారు.

**దేవాదాయశాఖకు పూర్తిస్థాయి కమిషనరే లేరు**

సమీక్షా సమావేశం అనంతరం క్యూలైన్లు, ఆహార పంపిణీ, మంచినీటి వసతి, బస్సులు ఎక్కడి వరకు వస్తాయి, భక్తులు ఎలా దర్శనం కోసం వెడుతున్నారనే అంశాలను ఈ హైలెవల్ కమిటీ లోని మంత్రులు పరిశీలించిందా? దీనికి ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలి. కూటమి ప్రభుత్వం హిందు ధర్మపరిరక్షణ, దేవాలయాల పునరుద్దరణ అంటూ మాట్లాడుతోంది. కనీసం రాష్ట్రంలో దేవాదాయశాఖకు పూర్తిస్థాయి కమిషనర్ లేరు. ప్రమోటీకి ఇన్‌చార్జ్ బాధ్యతలు అప్పగించి బాధ్యత లేకుండా మొత్తం శాఖనే నిర్వీర్యం చేశారు. కొందరు అధికారులపైన కూటమిలోని ప్రభుత్వ పెద్దలకు ఉన్న మమకారంకు భక్తుల ప్రాణాలను ఫణంగా పెడతారా? ఎప్పుడైనా ఇంతకాలం రాష్ట్రంలో ఒక ఐఏఎస్ స్థాయి అధికారి ఉండాల్సిన దేవాదాయశాఖ కమిషనర్ స్థానంలో ప్రమోటీలతో ఇన్‌చార్జీలుగా నడిపించారా? సోషల్ మీడియాలో ఒక వీడియోలో వైరల్ అవుతోంది. దానిలో హైలెవల్ కమిటీ అర్జెంట్‌గా గోడ కట్టమన్నారు, నేను నాలుగు రోజుల్లో గోడను నిర్మించలేను అని చెప్పినా వినకుండా అర్జంట్‌గా గోడ కట్టాల్సిందేనంటూ ఒత్తిడి చేశారని కాంట్రాక్టర్ చెబుతున్నారు. ఏదేనా నిర్మాణం చేయాలంటే దానికి టెండర్ ప్రక్రియ ఉంటుంది. నిర్మాణానికి డిజైన్ ఉంటుంది. ప్రభుత్వ విభాగాల నుంచి అనుమతులు ఉండాలి. అటువంటివి ఏమీ లేకుండా అంత హడావుడిగా గోడ నిర్మించమని ఆదేశించింది ఎవరు? దీని వెనుక ఉన్న పెద్దలు ఎవరు? ఇవ్వన్నీ బయటకు రావాలంటే జ్యుడీషియల్ విచారణ నిర్వహించాలి.

**ఆలయాన్ని సంప్రోక్షణ చేయాలనే ఆలోచనే చేయడం లేదు**

సింహాచల క్షేత్రంలో ఏడుగురు భక్తులు చనిపోతే ఈ శాఖకు, హైలెవల్ కమిటీలోని మంత్రులకు ఆ ప్రాంతాన్ని శుద్ధి చేయాలి, సంప్రోక్షణ నిర్వహించాలనే ఆలోచన ఇప్పటి వరకు రాలేదు. ఈ ఘటనపై కనీసం సమీక్షించుకున్నారా? కనీసం ఆచార, సంప్రదాయాలను కూడా పాటించే తీరిక లేదా? సనాతన ధర్మాన్ని పరిరక్షిస్తానన్న డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు కూడా ఇటువంటి ఆలోచన ఎందుకు రాలేదు? పవన్ కళ్యాణ్ కేవలం తన పార్టీకి చెందిన వారికి మాత్రమే సంతాపం ప్రకటించారు. ఏడుగురు భక్తులు చనిపోతే కేవలం ఇద్దరు తన పార్టీ వారికే డిప్యూటీ సీఎం, జనసేన నేత పవన్ కళ్యాణ్ సంతాపం చెప్పడం ఎంత వరకు సమంజసం.గతంలో రామతీర్థంలో రాముడి తల నరికిన ఘటనలో ఆవేశంతో మాట్లాడిన ధర్మకర్తలు ఇప్పుడు ఎందుకు మౌనంగా ఉన్నారు? సీఎం, డిప్యూటీసీఎం సంఘటనా స్థలానికి రారు. ప్రతిపక్షనేతగా వైయస్ జగన్ గారు స్పందించి వచ్చి మాట్లాడితే దానిని ఎగతాళి చేస్తున్నారు. దీనికి సిగ్గుపడాలి. కూటమి ప్రభుత్వం చేయని పని, ప్రతిపక్ష నేతగా వైయస్ జగన్ చేశారు. ఇదేనా దేవాలయాలు, భక్తుల పట్ల వారికి ఉన్న శ్రద్ధా? అని బొత్స సత్యనారాయణ మండిపడ్డారు. ఈ మీడియా సమావేశంలో విశాఖ పార్టీ అధ్యక్షుడు కెకె రాజు, ఎమ్మెల్సీలు వరుదు కళ్యాణి, కుంభా రవిబాబులు పాల్గొన్నారు.




# పంజాబ్ కింగ్స్‌తో సామ్ కరన్ వివాదం



**ఇంటర్నెట్ డెస్క్:** ఐపీఎల్ సీజన్‌లో భాగంగా పంజాబ్‌కింగ్స్ (, చెన్నై సూపర్‌కింగ్స్ తలపడ్డాయి. ఈ మ్యాచ్ సందర్భంగా చెన్నై ఆటగాడు సామ్ కరన్ వ్యవహరించిన తీరు నెట్టింట చర్చకు దారితీసింది. గతంలో పంజాబ్ యాజమాన్యంతో అతడికి వివాదం జరిగి ఉండొచ్చనే అనుమానాలు మొదలయ్యాయి.


చెన్నై ఇన్నింగ్స్ 18వ ఓవర్లో సామ్ కరన్ ఔటైన తర్వాత పెవిలియన్‌కు వెళ్లాడు. ఈ క్రమంలో పంజాబ్ కింగ్స్ డగౌట్ వైపు చూస్తూ ఏవో సంజ్ఞలు చేశాడు. ఈ దృశ్యాలు కెమెరాకు చిక్కాయి. దీంతో కరన్‌కు ఆ జట్టుతో ఏదో వివాదం ఉందనే వాదన వినిపిస్తోంది.

ఈ మ్యాచ్‌లో కరన్ 47 బంతుల్లోనే 88 పరుగులు చేశాడు. ఈ సీజన్‌లో అతడికి ఇదే తొలి హాఫ్ సెంచరీ. ఇప్పటివరకు కేవలం నాలుగు మ్యాచుల్లో మాత్రమే ఆడాడు. నిన్నటి మ్యాచ్‌లో 48 పరుగులకే మూడు వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో ఉన్న చెన్నైను కరన్ తన ఇన్నింగ్స్‌తో ఆదుకునే ప్రయత్నం చేశాడు.

# డ్రెస్సింగ్ రూమ్‌కు ధోని.. ఆపిన సీఎస్‌కే ఓనర్.. హింట్ ఇచ్చేశారా..

చెన్నై సూపర్ కింగ్స్ కథ ముగిసింది. ఎక్కడో మిణుకుమిణుకుమని అంటున్న ఆశలు కూడా ఆవిరయ్యాయి. ఐపీఎల్–2025 ప్లేఆఫ్స్ రేసు నుంచి అధికారికంగా తప్పుకుంది సీఎస్‌కే. సొంతగడ్డ చెపాక్ వేదికగా బుధవారం పంజాబ్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో 4 వికెట్ల తేడాతో మట్టికరిచింది ధోని సేన. ఈ ఓటమితో ఆ టీమ్ ప్లేఆఫ్స్ అవకాశాలు పూర్తిగా అడుగంటాయి. ఇక మీదట ఆడే 4 మ్యాచులు ఆ టీమ్‌కు నామమాత్రం కానున్నాయి. ఒకవైపు సీఎస్‌కే ఓటమితో ఫ్యాన్స్ నిరాశలో కూరుకుపోగా.. మరోవైపు కెప్టెన్ ధోని రిటైర్మెంట్‌పై ఒక్కొక్కటిగా హింట్స్ ఇవ్వడం వాళ్లను మరింత టెన్షన్ పెడుతోంది. పంజాబ్‌తో మ్యాచ్ తర్వాత డ్రెస్సింగ్ రూమ్‌కు వెళ్తున్న మాహీని టీమ్ ఓనర్ ఆపడం ఆసక్తికరంగా మారింది.


పంజాబ్ కింగ్స్‌తో మ్యాచ్‌లో రెండుసార్లు ధోని రిటైర్మెంట్ గురించి ఇన్‌డైరెక్ట్‌గా హింట్ ఇచ్చినట్లయింది. తొలుత టాస్ దగ్గర వచ్చే ఏడాది మళ్లీ చెపాక్‌కు వస్తావు కదా అంటూ వ్యాఖ్యాత మాహీని ప్రశ్నించాడు. దీనికి అతడు.. నెక్స్ట్ మ్యాచ్ ఆడతానో.. లేదో.. తెలియదు. ఇక తర్వాతి సీజన్ గురించి ఏం చెప్పగలను అన్నాడు. అయితే ధోని నవ్వుతూ మాట్లాడటంతో సరదాగానే ఇలా అని ఉండొచ్చని అంతా అనుకున్నారు. అయితే మ్యాచ్ తర్వాత డ్రెస్సింగ్ రూమ్‌కు వెళ్తున్న ధోనీని సీఎస్‌కే సీఈవో కాశీ విశ్వనాథ్ ఆపారు. ఇద్దరి మధ్య చాలా సేపు డిస్కషన్స్ నడిచాయి. మొదట చప్పట్లతో మాహీని మెచ్చుకున్న టీమ్ ఓనర్.. అనంతరం అతడితో దీర్ఘంగా చర్చిస్తూ కనిపించారు.



ఎందుకు ఆపినట్లు..

లక్నో సూపర్ జెయింట్స్ ఓనర్ సంజీవ్ గోయెంకా తన టీమ్ ఓటమిని తట్టుకోలేరు. ఆ బాధతో లాస్ట్ సీజన్‌లో కెప్టెన్‌గా ఉన్న కేఎల్ రాహుల్‌ను గ్రౌండ్‌లోనే చీవాట్లు పెట్టారు. ఈసారి నయా సారథి రిషబ్ పంత్‌కు కూడా క్లాసులు పీకుతూ వస్తున్నారు. దీంతో నిన్న ధోనీని కాశీ విశ్వనాథ్ ఆపగానే.. ఇలాంటిదేదో చేస్తారని అంతా అనుకున్నారు. కానీ సీఎస్‌కే ఓనర్ నవ్వుతూ కూల్‌గా మాట్లాడారు. అయితే వాళ్ల మధ్య ఎక్కువసేపు చర్చ జరగడంతో రిటైర్మెంట్ గురించి ఏమైనా హింట్ ఇస్తున్నారా.. అనే చర్చలు ఊపందుకున్నాయి. ఓనర్ తలచుకుంటే ధోనీతో ఎప్పుడైనా మాట్లాడొచ్చని.. కానీ డ్రెస్సింగ్ రూమ్‌కు వెళ్తున్నప్పుడు ఆపడం ఏంటని అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. టాస్ టైమ్‌లో ధోని వ్యాఖ్యలు, ఇలా ఓనర్ ఆపి మరీ మాట్లాడటం.. అంతా చూస్తుంటే ఏదో తేడా కొడుతుందని సోషల్ మీడియాలో నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు.

# ఇలాంటి రోజు వస్తుందని ముందే భయపడ్డా: తాప్సీ వ్యాఖ్యలు



**ముంబయి:** సోషల్‌మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్ మిషా అగర్వాల్ ఆత్మహత్యకు పాల్పడిన విషయం తెలిసిందే. ఆన్‌లైన్‌లో తనని అనుసరించే వారి సంఖ్య తగ్గిందనే కారణంతోనే ఆమె ఆత్మహత్య చేసుకుందని మిషా కుటుంబసభ్యులు వెల్లడించారు. దీంతో మిషా మృతి వార్త అంతటా తీవ్ర చర్చకు దారితీసింది. దీనిని ఉద్దేశించి బాలీవుడ్ నటి తాప్సీ పన్ను స్పందించారు. ఇలాంటి ఒక రోజు వస్తుందని తాను ముందే భయపడ్డానని అన్నారు.

"ప్రస్తుతం సోషల్‌మీడియాపై ప్రతిఒక్కరికి ఉన్న వ్యామోహం చూసి ఇలాంటి రోజు వస్తుందని నేను ఎప్పుడో భయపడ్డా. జీవితాన్ని మనం ప్రేమించడం కంటే ఫాలోవర్స్ సంఖ్యకే ఎక్కువగా ప్రాధాన్యం ఇస్తామని.. చుట్టూ ఉన్నవారు చూపించే నిజమైన ప్రేమ కంటే ఆన్‌లైన్ ప్రేమకే మొగ్గు చూపుతామని భయపడ్డా. అదేవిధంగా మనం కష్టపడి ఎన్నో ఏళ్లపాటు చదువుకున్న డిగ్రీలను లైకులు, కామెంట్స్ అధిగమిస్తాయని ఊహించా. ఈరోజు ఇలాంటి ఘటనను చూడటం నిజంగా బాధాకరం. నా హృదయం ముక్కలైంది" అని తాప్సీ పోస్ట్ పెట్టారు.

మిషా అగర్వాల్ (24) ఏప్రిల్ 24న మృతి చెందింది. ఆమె మరణ వార్తను ఇన్‌స్టా వేదికగా కుటుంబసభ్యులు వెల్లడించారు. 'లా' చదువుకున్న ఆమె కెరీర్‌లో స్థిరపడాలని ఎన్నో కలలు కందని చెప్పారు. "లాయర్ కావాలనుకున్న మిషా.. ఒక దశలో ఇన్‌స్టాగ్రామ్‌పై ఆసక్తి పెంచుకుంది. రీల్స్, పోస్టులతో ఫాలోవర్స్‌ను సొంతం చేసుకుంది. ఫాలోవర్స్ సంఖ్యను ఒక మిలియన్‌కు చేర్చుకోవాలని కలల కంది. ఇటీవల కాలంలో తన ఫాలోవర్స్ క్రమంగా తగ్గుతూ వచ్చారు. ఆ విషయాన్ని తాను జీర్ణించుకోలేకపోయింది. కెరీర్ పరంగా దృష్టిసారించలేకపోయింది. ఆ భయంతోనే ఆత్మహత్య చేసుకుంది" అని కుటుంబసభ్యులు ప్రకటన విడుదల చేశారు.

# ఆ సినిమా కోసం ఆస్తులు తనఖా.. మా బాధ ఎవరికీ పట్టదు : రకుల్ ప్రీత్ సింగ్ భర్త



**ముంబయి:** బాలీవుడ్ నటులు అక్షయ్‌కుమార్, టైగర్ ష్రాఫ్ ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'బడే మియా.. ఛోటే మియా'. భారీ తారాగణంతో గతేడాది వేసవి కానుకగా విడుదలైన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద పరాజయాన్ని అందుకుంది. ఈ సినిమా పరాజయాన్ని ఉద్దేశించి ఎట్టకేలకు నిర్మాత జాకీ భగ్నానీ పెదవి విప్పారు. ఆ సినిమా వల్ల తాము ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నామని చెప్పారు. ముఖ్యంగా ఆస్తులు తనఖా పెట్టామన్నారు. తమ బాధ ఎవరికీ పట్టదని వ్యాఖ్యలు చేశారు.

"జీవితంలో నాకొక గుణపాఠాన్ని నేర్పించిన చిత్రమిది. ఈ సినిమా కోసం మేము భారీ మొత్తంలో ఖర్చు పెట్టాం. ఒక ప్రాజెక్ట్‌ను భారీ స్థాయిలో తెరకెక్కించడం ఒక్కటే ముఖ్యం కాదనే విషయాన్ని సినిమా విడుదలయ్యాక గ్రహించాం. మా కంటెంట్‌తో ప్రేక్షకులు కనెక్ట్ కాలేదనే తెలుసుకున్నాం. ప్రేక్షకుల నిర్ణయం ఎప్పుడూ కరెక్ట్‌గానే ఉంటుంది. మా కంటెంట్ ఎందుకు వాళ్లకు నచ్చలేదనే విషయాన్ని మేము పునరాలోచించాలి. అంతేకానీ, వాళ్ల నిర్ణయాన్ని తప్పుపట్టాల్సిన అవసరం లేదు. దానిని ఒక పాఠంగా గ్రహించి.. భవిష్యత్తులో ఇలాంటి తప్పులు రిపీట్ కాకుండా చూసుకుంటా" అని ఆయన వివరించారు.

అనంతరం ఈ సినిమా బాక్సాఫీస్ కలెక్షన్స్‌ను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. "బాక్సాఫీస్ వద్ద మా చిత్రం 50 శాతం కంటే తక్కువే వసూలు చేసింది. మా బాధ ఎవరికీ అర్థం కాదు. ఈ చిత్రాన్ని నిర్మించడానికి మేము మా ఆస్తులను తనఖా పెట్టాం. ఇలాంటి విషయాలు చెప్పినంత మాత్రాన ఏ ప్రయోజనం ఉండదు" అని వెల్లడించారు. లాభాలు వస్తాయనే ఉద్దేశంతో తాము ఈ సినిమా నిర్మించామన్నారు. కానీ, తాము అనుకున్నది సాధించలేకపోయామన్నారు.

సైన్స్ ఫిక్షన్ యాక్షన్ ఫిల్మ్‌గా 'బడే మియా ఛోటే మియా' సిద్ధమైంది. అలీ అబ్బాస్ జాఫర్ ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. పృథ్వీరాజ్ సుకుమారన్, మానుషి చిల్లర్, అలయ ఎఫ్, సోనాక్షి సిన్హా కీలక పాత్రల్లో నటించారు. సుమారు రూ.350 కోట్ల బడ్జెట్‌తో రూపొందిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద రూ.102 కోట్లు మాత్రమే వసూలుచేసినట్లు సినీ విశ్లేషకుల అంచనా. నటి రకుల్ ప్రీత్ సింగ్ భర్తగా జాకీ భగ్నానీ తెలుగువారికి సుపరిచితమే.

# ప్రతి ఆంధ్రుడు కన్న కల నిజం అవుతోంది : గండి బాబ్జి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):–** శుక్రవారం అమరావతి నిర్మాణ పునఃప్రారంభమవుతోంది.

మోదీ చేతులు మీదుగా ఈ వేడుక జరుగుతోంది అని రాష్ట్ర కో–ఆపరేటివ్ ఆయిల్ సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ చైర్మన్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గండి బాబ్జి అన్నారు గురువారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అమరావతి అద్భుత రాజధాని చంద్రబాబు నిర్మిస్తున్నారు.

పూర్తి గ్రీన్ సిటీ గా అమరావతి నిర్మాణం అవుతుంది.

సోలార్ విద్యుత్ వినియోగించుకుని ఈ నగరం నడుస్తుంది అని తెలిపారు. ప్రపంచంలో ఉత్తమ నగరంగా అమరావతి అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. 2028 నాటికి ఈ నూతన భవన న్నిర్మాణం పూర్తి చేస్తారు అని అన్నారు. సుమారు లక్ష కోట్లు రూపాయలు తో అద్భుత నగరం ఆవిష్కృతం అవబోతుందని అన్నారు

గడిచిన ఐదేళ్లలో జగన్ అమరావతి పై విషం కక్కారు. అ ఐదేళ్లలో కనీసం ఒక్క ఇటుక పెట్ట లేదు అని ఎద్దేవా చేశారు. పైగా నిర్మాణ భవనలు అడ్డుకున్నారని దుయ్యబట్టారు.

అక్కడ మెటీరియల్ ను దొంగలను ఉసి గొల్పి దొంగతనాలు చేయించారు. జగన్ మోహన్ రెడ్డి మూడు రాజధానులు పేరుతో మూడు ప్రాంతాల్లో చిచ్చు రేపారు. అందుకే 2024 ఎన్నికల్లో మూడు రాజధానులు పేరు ఎత్తినందుకు జగన్మోహన్ రెడ్డికి ప్రజలు సరైన గుణపాఠం చెప్పారు అని పేర్కొన్నారు.

కేంద్ర సహకారంతో రాష్ట్రం డబుల్ ఇంజిన్ స్పీడ్ తో ముందుకు పోతోందని అన్నారు. సమావేశంలో జోన్ 1 మీడియా కోఆర్డినేటర్ బైరెడ్డి పోతన్న రెడ్డి, రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షులు తమ్మినేని మోహన్, ఎస్ సి సెల్ ప్రధాన కార్యదర్శి జయరాజ్ జాన్ పాల్గొన్నారు.

# బ్లాక్ మెయిలింగ్ చేసే పత్రికలపై కేసులు పెట్టే "బాధ్యత" బాధితులదే

## చిన్న, మధ్య తరహా పత్రికలకు ప్రకటనలిచ్చి ఆడుకోవాల్సిన "భాధ్యత" ప్రభుత్వం తీసుకోవాలి



**గుంటూరు, (విశాఖ సమాచారమ్):–** కొన్ని సంవత్సరాలుగా అస్థవ్యస్తంగా మారిన మీడియా రంగం, ఎక్కడో అక్కడ రోజు బ్లాక్మెయిల్ చేసినందుకు అరెస్టులు, మోటార్ వెహికల్స్ అధికార్లమని, ఇక కొందరు అయితే పోలీస్ డ్రెస్సులో కూడా హైవే లపై లారీలను ఆపి డబ్బులు గుంజుతున్నట్లు నమోదైన కేసుల్లో జరుగుతున్న అరెస్టుల వార్తల వలన తెలుస్తోంది. వాస్తవానికి నాల్గవ ఎస్టేట్ గా గౌరవం పొందుతున్న మీడియా రంగం కొందరికి దారుణంగా దోపిడీకి అస్త్రంగా మారిపోయిందని, తీవ్రంగా అప్రతిష్ట పాలవుతోందని పలువురు సీనియర్లు ఆవేదన చెందుతున్నారు.

ఇంత అపఖ్యాతికి కారణం సోషల్ మీడియా లో ముఖ్యంగా యూ ట్యూబ్ లో వివిధ పేర్లతో చాలా తేలికగా ఒక యూట్యూబ్ ఛానెల్ మొదలెట్టి జర్నలిస్ట్ గా చెలామణి అవటం అలాంటి వారిలో ఎక్కువ శాతం కనీస విద్యార్హత లేకుండా అసలు జర్నలిజం అంటే కనీసం అర్థం కూడా తెలియకుండా వున్నవారు ఉన్నట్లు ఒక సంస్థ సర్వే లో తేలింది. ఇలాంటి వారే హేయమైన, నీచమైన పనులకు పాల్పడి నేరస్తులుగా నమోదవుతున్నారు.

ఇక చిన్నదైనా, పెద్దదైనా ఒక పత్రిక నడపాలంటే రిజిస్ట్రార్ అఫ్ న్యూస్ పేపర్స్ ఆఫ్ ఇండియా (ఆర్ఎన్ఐ) లో రిజిస్ట్రేషన్ చెయ్యాల్సి వుంది. దురదృష్టవశాత్తు ఇక్కడకూడా కనీస విద్యార్హత అవసరములేదు.దీని వలన సంక్రమించిన అవకాశంతో నిరక్షరాస్యులు అనగా అప్పటివరకు జర్నలిజమే తెలియని తాపీ పనీ,ఇంటికి సున్నాలు వేసేవారి నుండి కన్నాలు వేసేవారివరకు ఈ ముసుగులోకి వచ్చేస్తు జర్నలిజం రంగాన్ని భ్రష్టు పట్టిస్తున్నారనే ఆరోపణలున్నాయి. ఇలాంటి వారి పత్రికల టైటిల్స్ మాత్రం జాతీయ భావాలు, నిజాయితీ లు ఉట్టిపడేలా గొప్పపేర్లు పెట్టిచలామణి అవుతున్నారు. అవి స్వాతంత్ర్యం,నిప్పులాంటి నిజం,స్వాతంత్ర్యం నా జన్మహక్కు,మన బాధ్యత, పరువు ప్రతిష్ట, ఇల్లు ఇల్లాలు ఇలా తాతలు తండ్రుల పేర్లు కూడా పెట్టి బ్లాక్ మైలర్స్ గా కొందరు చెలామణి అవుతుంటే, మరికొందరు నిబంధనలు విడచి ఆర్ ఎన్ ఐ రిజిస్ట్రేషన్ లేకుండా అడ్డగోలుగా అడపాదడపా తాము ఎవరినైనా బ్లాక్ మెయిల్ చేసి డబ్బులు గుంజాలి అనుకున్నప్పుడు. లేదా తమకు అడ్డం వస్తున్నారని అనుకున్నా,ఎదుటివారిపై ఇష్టం లేకున్నపుడు మాత్రమే వచ్చేపత్రికలు కొన్ని.అసలు వాటికీ ఆర్ ఎన్ ఐ నెంబర్ ఉందొ లేదో కూడా తెలియని స్థితి.అవికూడా పీడీఎఫ్ లు మాత్రమే. ఇలా రాసేవారు ముఖ్యంగా పవర్స్ అంతగా లేని, అదేమని అడగలేని రేషన్ డీలర్లు, మిల్లర్లు, ఆలయాలు తదితర శాఖల వాటిని టార్గెట్ చేస్తారు.

అయితే ప్రభుత్వం ఇలాంటి వారిని ఏరి వేసే చర్యకు ఉపక్రమించిందని, అసలు ఏదో, బ్లాక్ మైలింగ్ ఏదో తెలుసుకునే పనిలో ఉన్నందున గత నవంబర్ లో రావాల్సిన ప్రెస్ అక్రిడేషన్ జి. ఓ నేటికీ రాకపోవటానికి కారణంగా కొందరు పేర్కొంటున్నారు. నకిలీలపై కేసులు పెట్టి జర్నలిజాన్ని ప్రక్షాళన చేసేది దిశగా ప్రభుత్వం పావులు కదుపుతున్నట్లు తెలుస్తోంది.

ఇక యూనియన్లు కూడా ఇలా బెదరింపులు, బ్లాక్మెయిలింగ్ కి, ఎదుటివారికి ఆత్మగౌరవానికి భంగం కల్గించే విధంగా వార్తలు రాసేందుకు పాల్పడితే వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్లలోనూ, ఆయా జిల్లా సమాచార శాఖాధికారులకు తెలియచేస్తే తగిన చర్యలు తీసుకోవటం సాధ్యం అవుతుందని ఆయా వర్గాలు తెలిపుతున్నాయి. అసలు ఆ పత్రికకు ఆర్ ఎన్ ఐ రిజిస్ట్రేషన్ ఉండాలి. లేదంటే జైలే గతి.

ఇక పోతే గత ప్రభుత్వం ఇన్ని వందల కోట్లు ప్రకటనల రూపంలో ఇచ్చి దుర్వినియోగం చేశారని కేసులు నమోదు చేసిన ప్రభుత్వం అనేక కష్టానష్టాలకు ఓర్చి నిజాయితీగా నిర్వహిస్తున్న చిన్న మధ్య తరహా పత్రికలకు గడచిన ఐదేళ్ళల్లో ఒక చిన్న ప్రకటన కూడా ఎలాగూ ఇవ్వలేదు.ఇప్పటి ఎన్ డి ఎ ప్రభుత్వం అయినా నెలకొక ప్రకటన ఇచ్చి ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలు ప్రజల్లోకి తీసుకెళుతున్న ఆయా నిజాయితీ కలిగిన పత్రికలు పడుతున్న కష్టంలో కొంత చేయుట ఇచ్చి ప్రోత్సాహం ఇవ్వాల్సివుందని చిన్న, మధ్యతరహా పత్రికల నిర్వాహకులు కోరుతున్నారు.

ఇలావుండగా కొత్త ప్రెస్ అక్రిడిటేషన్ జి. ఓ రూపొందించటంలో రాష్ట్ర సమాచారం శాఖ కసరత్తు పూర్తీ అయిందని, ఆర్ ఎన్ ఐ నెంబరు లేని పత్రికలు, గతంలో కొన్ని జిల్లాల్లో మంజూరైనా యూట్యూబ్ ఛానెల్ల అక్రీడేషన్లు రద్దు చేసి పక్కడబందిగా జి. ఓ రూపొందించినట్లు తెలిసింది.

ఎవరైనా అక్రమంగా మీడియా పేరుతో బ్లాక్మెయిల్ కి పాల్పడిన, ఎదుటివారి పరువుకి భంగం కల్గించె వార్తలు రాసినా వారిపట్ల చట్టం చేతులు బారుగా వున్నాయని, అలాంటి జర్నలిజం ముసుగులో కాలం వెళ్ళదీస్తూ బ్రతుకు తెరువు సాగిస్తున్న అక్రమ వ్యక్తులను పోలీసులకు లేదా సంబంధిత శాఖలా అధికార్లకు ఫిర్యాదు చెయ్యాల్సి వుంది.

# జాతీయస్థాయి ఆటల పోటీలో తళుక్కున మెరిసిన చాగల్లు అమ్మాయిలు

**చాగల్లు, (విశాఖ సమాచారమ్):–** ఆగ్రాలో జరిగిన జాతీయ స్థాయి టార్గెట్ బాల్ (త్రోబాల్ )పోటీలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తరపున పాల్గొన్న టీం లో మొత్తం ఆరుగురు చాగల్లు జిల్లా పరిషత్ హై స్కూల్ కు చెందిన అమ్మాయిలు ప్రథమ స్థానం సాధించి గోల్డ్ మెడల్ సాధించారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి ఈ పోటీలో పాల్గొన్న విద్యార్థులలో కేవలం చాగల్లు జిల్లా పరిషత్ హైస్కూల్ కు చెందిన ఆరుగురు అమ్మాయిలు మౌనిక,నవ్య,శాంతి,హారిక, రో షిని తమ ప్రతిభతో తుది జట్టుకు ఎంపికై బంగారు పతకాని సాధించారు.గురువారం గురువారం బంగారు బహుమతిని అందు కొన్నారు..వీరికి శిక్షణ నిచ్చిన ఫిజికల్ డైరెక్టర్ శ్రీమతి. జె.విజయలక్ష్మి గార్ని ప్రోత్సహించిన ప్రధానోపాధ్యాయులు శ్రీ.వి.మోహన్ కృష్ణ గార్ని స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్ శ్రీ కొఠారు.గోపాలకృష్ణ మరియు సభ్యులు ,గ్రామ సర్పంచ్.శ్రీమతి ఉన్నమట్ల.మనశ్శాంతి,కొవ్వూరు అగ్రికల్టర్ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీ నాదెళ్ల.శ్రీ రామ్ చౌదరి, గ్రామ పెద్దలు ఆళ్ల. హరిబాబు, కరుటూరి సతీష్ గార్లు,ఉపాధ్యాయులు ఆర్.వర ప్రసాద్, గంగాధరం, తన్వీర్ అహ్మద్, మనెల్లి.సోమరాజు, జయరాజు, వెంకటరావులు విద్యార్థులను జాతీయ స్థాయిలో ఛాంపియన్స్‌గా గెలుపొంది నందుకు అభినందించారు.



# కార్యదర్శిగా అప్పగించిన రెవిన్యూ పనులు మళ్లీ రెవెన్యూ సిబ్బందికి అప్పగించాలి

**రావికమతం, (విశాఖ సమాచారమ్):–** గత కొన్ని ఏళ్లుగా గ్రామాలలో పేరుకుపోయిన రెవెన్యూ సమస్యలను, అలాగే గత ప్రభుత్వంలో కబ్జాదారులు చేసిన భూకబ్జాలను బయటకు తీసేందుకుగాను, రాష్ట్ర ప్రభుత్వం ముందుగా రీ సర్వే జరిగిన గ్రామాలలో రెవెన్యూ సదస్సులను ఏర్పాటు చేయడం జరిగింది. అవి పూర్తి అయిన తదుపరి రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామపంచాయతీలకు రెవిన్యూ సిబ్బందిని గ్రామాలకు పంపించి రెవెన్యూ సదస్సులను ఏర్పాటు చేసి, ఆ సదస్సులలో భూ సమస్యల పై వచ్చిన ఫిర్యాదులను స్వీకరించడం జరిగింది. ఆ సమస్యలు నేటికీ పరిష్కారం కాలేదు. అయితే రెవిన్యూ శాఖ అధికారులు పరిష్కరించాల్సిన పనిని జిల్లా అధికార యంత్రాంగం పంచాయితీ కార్యదర్శి లకు అప్పగించడం జరిగింది.భూ సమస్యలపై పూర్తి అవగాహన కలిగిన రెవెన్యూ సిబ్బందిని తప్పించి, ఎటువంటి అవగాహన లేనటువంటి గ్రామపంచాయతీ కార్యదర్శులకు రెవిన్యూ పనులను అప్పగించడం పట్ల పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రెవిన్యూ సమస్యలను పరిష్కరించాల్సిన రెవిన్యూ అధికారులును తప్పించి పంచాయితీ కార్యదర్శులను బలి పశువులను చేయాలన్న ఉద్దేశంతో వారికి రెవెన్యూ పనులను అప్పగించడం జరిగిందని పలు




విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ప్రతి గ్రామంలోనూ వందలకు పైగా భూ సమస్యల దరఖాస్తులు పేరుకుపోయి ఉన్నాయి. అవి నేటికీ పరిష్కారం కాకపోవడం పట్ల పలు విమర్శలు ఎక్కువవుతున్నాయి. అయితే కనీసం పంచాయతీ కార్యదర్శులకు సహకరించాల్సిన గ్రామస్థాయి విఆర్వోలు సైతం మాకు సంబంధం లేదన్నట్టు వ్యవహరించడం పట్ల మరింత డు మారం లేపుతుంది. రైతుల సమస్య పరిష్కారం కాకుండానే పరిష్కారమైనట్లు, మీరు ఏ విధంగా బయోమెట్రిక్ వేయించి కంప్లైంట్ క్లోజ్ చేస్తారని పలువరు రైతులు ప్రశ్నిస్తున్నారు. నేటికి పరిష్కారం చెప్పకపోవడం చాలా విడ్డూరంగా ఉంది.ఇప్పటికైనా పంచాయతీ కార్యదర్శికి అప్పగించిన రెవెన్యూ పనులను తిరిగి రెవెన్యూ సిబ్బందికి అప్పగించాలని పలువురు రైతులు డిమాండ్ చేస్తున్నారు.

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : S.Veerabhadra Rao , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press
Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839, 9160190123, vspnews4@gmail.com